21-3-59

సంపుటం 12 సంచిక 76 రిజిష్టర్ నం H 46 స్థాపితం 1925

గోలకొండపత్రిక

21—3—1959 హైదరాబాద్ శనివారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

పంజాబు ఆందోళన విరమణ

చండిఘర్, మార్చి 20: పంజాబు రాష్ట్రంలో కిసాన్ సభ గత నెలా 15 రోజులుగా నిర్వహిస్తున్న బెటర్‌మెంటు పన్ను వ్యతిరేక ఆందోళన విరమించుకోబడిందని అఖిలభారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ బసవపున్నయ్య రావు నేడు విలేఖరులకు చెప్పారు- పంజాబు గవర్నర్ [illegible] ముఖ్యమంత్రి రాజీ వైఖరిని కలిగిఉన్న దృష్ట్యా కిసాన్ ఆందోళనను కొనసాగించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు-

సైగాన్‌లో రాష్ట్రపతి డా॥ ప్రసాద్

సైగాన్, మార్చి 20: రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేటిఉదయం యిక్కడి జాతీయ మ్యూజియం, జాతీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు- మృతవీరులకు పూలమాలవేశారు. వారులో వీధులగుండా వెళ్ళారు- 15 సాంస్కృతిక సంస్థలు విశ్వ విద్యాలయం స్వాగత ప్రసంగాన్ని సమర్పించినవి. డా॥ ప్రసాద్ తన సమాధానంలో ఉభయదేశాలు ఆర్థిక పునర్నిర్మాణం, పారిశ్రామికీకరణం కృషిలో నిమగ్నమయినప్పుడు విశ్వ విద్యాలయాలు తమ సంస్కృతి ద్వారా సాహిత్యం, సంగీత నృత్యనాటకాలలో తమ కళాభిరుచిని, సాంప్రదాయాలను నిలుపవచ్చునన్నారు.

దేశప్రజల ఆర్థికాభ్యున్నతిని అడ్డగించే స్వార్థపరులు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

ఈయేడు ప్రణాళిక ఖర్చు 42 కోట్లు

ప్లానింగ్ కమిషన్ కేటాయింపు 37.66 కోట్లు: తేడాపూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంచే భరింపు

హైదరాబాద్, మార్చి 20

ప్రణాళికలోని వివిధ పద్దుల కింద 1959-60లో మొత్తం ఖర్చు కేటాయింపు 42.03 కోట్లు అని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలిపారు. అయితే ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన మొత్తం రు 37 66 కోట్లు, తేడా మొత్తాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆయన చెప్పారు.

వివిధ పద్దుల కింద వివరాలు సాయనపేర్కొంటూ ఇరిగేషన్-విద్యుచ్ఛక్తి విభాగానికై 1706 లక్షలు, సాంఘిక సేవా విభాగానికి 876 లక్షలు, వ్యవసాయానికి 700 లక్షలు, కమ్యూనిటీ అభివృద్ధికి 860 లక్షలు కేటాయించబడినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు-

ఆంధ్ర ప్రాంతంలో గ్రామ [illegible] అధికార వ్యవస్థా [illegible] ప్రస్తుత [illegible] పెంచాలన్న [illegible] వ్యవస్థకు లేదని ఒక ప్రశ్నకు [illegible] పరిపాలన మంత్రి శ్రీ పంజీ [illegible] జవాబిచ్చారు.

[illegible] సమస్యలూ సంఖ్యలను [illegible] రాష్ట్రంలో కొన్ని పారిశ్రామిక కేంద్రాల్లో లెక్కకడతారని అంతేగాని మండలాన్ని బట్టి తయారు చేయబడే ఆ సూచీ సంఖ్యలు తయారు చేసే పారిశ్రామిక కేంద్రాలు హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, ఏలూరు, విశాఖపట్నాలనీ యీ కేంద్రాలు మాజీ హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలచే నిర్ణయింపబడినవేనని ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

రాయపురెడ్డి అనే విద్యార్థి (నాగర్‌కర్నూలు తాలూకా గుడ్లనర్వనివాసి) తాను వెనుకబడిన తరగతుల్లోనిదనున్నారుకాపు కులానికి చెందినవాడనని సర్టిఫికెట్ చూపించి ఆ తరగతి దాన్ని పెడ్యూల్డు కులాల సర్టిఫికెట్‌గా మార్చి ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీలో సీటుసంపాదించాడు. ఆతనిపైచర్య తీసుకోనే విషయం ఉస్మానియా యూనివర్సిటీ అధికారులాలోచిస్తున్నారని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు-

విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ కె-వి- నరసింగరావు ఒక ప్రశ్నకుజవాబునిస్తూ తుంగభద్ర హైడల్ సిస్టం ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 27 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తున్నదనీ మైసూరు రాష్ట్రంలోని శరావతీ ప్రాజెక్టు మొదటి యూనిటు పని ప్రారంభిస్తే యీ మొత్తం 25800 కిలోవాట్లకు పెంచబడగలదనీ 9 వేల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తిచేసే నాల్గు యూనిట్లు తుంగభద్ర జలవిద్యుత్ పథకం ప్రథమదశలో 1952 లోనే ప్రారంభింప బడ్డాయనీ మరోనాల్గు ఇంకా ప్రారంభం కావాల్సి ఉన్నాయనీ వివరించారు.

అనంతపురం జిల్లా పామూరు కురు-86 9400 ఖర్చుతో విద్యుత్తుసప్లయి చేసే విషయం ఆలోచించబడుతున్నదనీ దీనివల్ల 19 గ్రామాలకు విద్యుత్తు లభించగలదనీకూడా ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు-

తెలంగాణ గ్రామాధికారులకు జీతాలపద్ధతి ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వంఆలోచిస్తున్నదని ఒకప్రశ్నకు రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు జవాబిచ్చారు.

రాష్ట్రంలో సూపర్ న్యూమరరీ జూనియర్ [illegible] మార్చ [illegible] గాని విచ [illegible] ఆఫీసర్లు అందజేసిన విద్యాశాఖ పునర్నిర్మాణ పథకం దృష్ట్యా యీ విధానం అమలు పరుపబడలేదని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు వెల్లడించారు.

పొలారం కంటోన్మెంటు ప్రాంతంలోని టిచర్లకుకూడా రు-6 అదనపు పెంచింపును మంజూరు చేయాలని చేరిన దరఖాస్తుల్ని విచారించి ప్రభుత్వం 1-1-58 నుండి ఆ పెంచింపు వర్తింపజేస్తూ ఉత్తర్వులిచ్చిందని మరో ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిచ్చారు-

నాగార్జునపై వంతెనను ప్రయోజనకరంగా మార్చేందుకు తీసుకోవలసిన చర్యలనుగూర్చి నివేదించాల్సిందిగా ప్రభుత్వం ముగ్గురు చీఫ్ ఇంజనీర్లను కోరిందని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎం. నరసింగరావు వెల్లడించారు

జనసమ్మర్దం అధికంగా ఉన్నందున గుంటూరు- మాచెర్లలమధ్య మూడో రైలు నడుపాలన్న విషయం ప్రస్తుతం విచారణలో ఉందనీ అన్ని విషయాలూ సేకరించినతరువాత నిర్ణయం గైకొనబడుతుందనీ మరో ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

పాతపట్నం తాలూకాలోని రైల్వే లైనును బ్రాడ్‌గేజిగా మార్చాలని 1946-47 లో సర్వే జరిగింది గానీ కేంద్ర రైల్వేలశాఖ ఏమీ నిర్ణయించలేదనీ కాగా ఆస్కీం ద్వితీయ ప్రణాళికలో చేరలేదనికూడా మరో ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

సూర్యకుమారి పాట కచ్చేరి సందర్భంలో రు. 7 లక్షల వసూలు

హైదరాబాద్ జిల్లాలో జాతీయ సేవింగ్స్‌కు లభించిన వైనం

హైదరాబాద్, మార్చి 20

రేపు మార్చి 21వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు గాంధీభవనం ఆడిటోరియంలో ప్రముఖ ఆంధ్ర గాయకురాలు కుమారి టంగుటూరి సూర్యకుమారి పాటకచ్చేరిసందర్భంగా యిప్పటికే రు. 7 లక్షల మొత్తం జాతీయ సేవింగ్స్‌గా సేకరించబడింది-

రేపటి వినోద కార్యక్రమానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

హైదరాబాద్ జిల్లా కలక్టర్ శ్రీ ఎస్-కె గురుస్వామి నేడు విలేఖరులతో ముచ్చటిస్తూ తన జిల్లాలో జాతీయ సేవింగ్స్ పథకంక్రింద రు. 57 లక్షలు యింతవరకూ సేకరించబడినవన్నారు. ఇందు గ్రామీణ ప్రాంతాల నుండి రు. 14 లక్షలు లభించినవి. గత సంవత్సరపు రు. 98 లక్షలతో పోల్చితే జిల్లా యీ సంవత్సరం ముందంజ వేసిందని చెప్పారు మార్చి 31 లోగా రు. 65 లక్షల వరకూ సేకరణ జరుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. హైదరాబాద్ జిల్లాలో రు 18కోటి సేకరించాలనినిర్ణయించబడింది-

—— [ఎ-ఎస్-ఎస్

విమాన ప్రమాదంలో [illegible] మృతి

పాట్నా, మార్చి 20

బిహార్ ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన ఒక టైగర్ మాత్ విమానం యీ ఉదయం ప్రమాదానికి గురుకాగా అందులో ఉన్న ఒకేఒక శిక్షణ పొందుతున్న పైలట్ మరణించాడు-

చనిపోయిన పైలట్ పేరు శ్రీ జి-శర్మ- ప్రమాదం అనంతరం విమానం నిప్పంటుకొని మండిపోయింది- అమంటలో పైలట్ శరీరం గుర్తుపట్టరాకుండా మాడిపోయింది.

ప్రక్కకు నెట్టబడుతారని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

సోషలిజాన్ని స్థాపించడంలో విజయాన్ని సాధించగలమని ఆశాభావం

అల్వార్, మార్చి 20

అధిక సంఖ్యాక ప్రజలఆర్థిక పునరుద్ధరణకు జరిగేకృషిని అడ్డగించే స్వార్థపరుల్ని ప్రక్కకు నెట్టివేయడం జరుగుతుందని ప్రధానినెహ్రూ నేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు

సోషలిజాన్ని స్థాపించాలని భారతదేశం కృతనిశ్చయమైనదనీ, దీనిలో విజయాన్ని సాధించగలమనడంలో సందేహంలేదనీ శ్రీ నెహ్రూ అన్నారు

సర్వీసు సహకారసంఘాలు, సహకారసేద్యం భారతగ్రామాలలో సోషలిజం ప్రవేశించడానికి తోడ్పడునని ఆయనన్నారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు: "ఎవరికీ హానికల్గించాలని మనం కోరడంలేదు. అయితే యితరులు చెమటోడ్చి పనిచేసిన దాని పై కొద్దిమంది విలాసజీవితాన్ని గడిపే ఏ విధానాన్నీ సహించలేము. ప్రజల శ్రేయస్సుకొరకు కొందరిప్రయోజనాలు దెబ్బతింటే, అది తప్పనిసరి, తప్పించడం [illegible] ఈ [illegible] వారంలో [illegible] చెప్పినమాటల్ని జ్ఞాపకంలో [illegible]

"కొద్దిమంది భవనాలలో నివసిస్తుండగా, చాలమంది పూరిగుడిసెలలో నివసించే విధానాన్ని ఎంతమాత్రం సహించరాదు.

"సహకార సేద్యంలో భూమి ఐక్యత చేయబడదు. అది ప్రజలవద్దే ఉంటుంది. సహకార పద్ధతిపై సేద్యం జరుగుతుంది.

"దీనినిని కొందరు వ్యతిరేకిస్తున్నారు. వీరిలో చాలమంది బొంబాయి, కలకత్తావంటి పెద్ద నగరాలలో పనిచేసేవారు సహకార సేద్యంవలన వారికి లాభంచేదీలేదు, వారు నష్టపడేదీలేదు. అది సోషలిజం వైపు ఒక శౌర్యగా భయపడి వారు వ్యతిరేకిస్తున్నారు. ఇది తమ స్వార్థ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందనుకొంటున్నారు-

"దేశం పురోగమిస్తున్నది. ఆర్థిక రంగంలో అలాగే పురోగమిస్తుంది కూడ. రాజకీయ వ్యవస్థలో మార్పు వచ్చినట్లే ఆర్థిక వ్యవస్థలోకూడ భావాలి"-

ఢిల్లీనుండి విమానంలో యిక్కడికి వచ్చిన నెహ్రూకు [illegible] రాజస్థాన్ [illegible] శ్రీ సుఖాడియా [illegible] నివాసానికి వచ్చారు-

నేటి మధ్యాహ్నం నెహ్రూ రాజస్థాన్ మండలకాంగ్రెసు అధ్యక్షుడు కార్యదర్శుల సమావేశాన్ని పారంభిస్తూ మనది వ్యవసాయదేశం గనుక గ్రామాల్ని పునరుద్ధరించడం అవసరమన్నారు. రైతులు అధికోత్పత్తిని సాధించాలనీ, గ్రామస్థులలో యీవిషయమై కాంగ్రెసువాదులు కలసి పనిచేసి వారు అధికపంటను సాధించేటట్లుచేయాలనీ నెహ్రూ అన్నారు.

ద్వితీయ ప్రణాళికలో పోచంపాడు ప్రాజక్టు

నిర్మాణానికి ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నిస్తున్నదని అసెంబ్లీలో శ్రీ జె.వి.వివరణ

హైదరాబాద్, మార్చి 20

గోదావరి నదిపై పోచంపాడు ప్రాజక్టును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే చేర్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నిస్తున్నదని విద్యుచ్ఛక్తి, నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు నీటి పారుదలశాఖ పద్దుపై రెండురోజులపాటు జరిగిన చర్చకు జవాబిస్తూ నేడు రాష్ట్ర శాసనసభలో అన్నారు,

వంశధార ప్రాజక్టు విషయమై ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌ల మధ్యగల విభేదాలను పరిష్కరించే నిమిత్తం ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ని ఎం. త్రివేదీ సూచనపై ప్రభుత్వ స్థాయిలో ఒక సమావేశం జరగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒరిస్సా ముఖ్యమంత్రి [illegible] కృష్ణ [illegible] సూచించినదని శ్రీ నర్సింగరావు వెల్లడించారు.

మంత్రిసమాధానానంతరంసుమారు 150 వరకుగల కోత తీర్మానాలను తోసివేసే సభ రు 16 కోట్ల 87 లక్షల నీటి పారుదల పద్దులను ఆమోదించినది. ఏడు కోతతీర్మానాలపై ఓటింగ్ తీసుకోబడగా పెద్దమెజార్టీతో అవి వీగిపోయినవి. శ్రీకాకుళంజిల్లావంశధార ప్రాజక్టు విషయమై శ్రద్ధతీసుకోనందుకుప్రభుత్వంపైఅవిశ్వాసాన్ని ప్రకటించాలనిఒక కోత తీర్మానం,ద్వితీయ ప్రణాళికలో పోచంపాడు ప్రాజక్టును మంజూరిచేయనందుకు కేంద్రప్రభుత్వ వైఖరికి అసంతృప్తి వెలిబుచ్చే మరో కోత తీర్మానం, నాగార్జునసాగర్‌ను ముందుఅనుకొన్నట్లు రు.182 కోట్లతో నిర్మించలేకపోయినందుకు అసమ్మతిని తెలియజేసే వేరొక తీర్మానం యిందు ముఖ్యమైనవి.

వంశధార ప్రాజక్టు

ఆంధ్రలోని గొట్టివద్దగాని, ఒరిస్సాలోని గుడారి వద్దగాని వంశధార ప్రాజక్టు నిర్మించబడుతుందని మంత్రి అన్నారు. ఈపథకాన్ని డా॥ కె.ఎల్. రావు మరియు కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ ఆమోదించినట్లు మంత్రివెల్లడించారు. కాని గుడారివద్ద డాంను నిర్మిస్తే ఒరిస్సాలోని 24,000 ఎకరాల పంట భూమి మునిగిపోతుందనిఒరిస్సా ప్రభుత్వం అభ్యంతరం చెప్పడంతో భారతప్రభుత్వం యీవిషయమైతటస్థంగా ఉండిపోతుందనే ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

నాగార్జునసాగర్ ప్రాజక్టు

కృష్ణానదిపై నాగార్జునసాగర్‌ను కేంద్రం నిర్మించే జాతీయప్రాజక్టుగా పరిగణించాలనే మాచనకు భారత ప్రభుత్వం అంగీకరించలేదని ఆయన న్నారు. ప్రస్తుత ప్రాజక్టుకంట్రోలు బోర్డును సలహాసంఘంగా మాత్రం ఉంచాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సూచించినదన్నారు.

పోచంపాడు ప్రాజక్టు

పోచంపాడు ప్రాజక్టు దర్యాప్తు పూర్తయిందనీ, దర్యాప్తుసంఘ నివేదిక త్వరలో భారత ప్రభుత్వానికి సమర్పించబడుతుందనీ ఆయనన్నారు. రు. 122 కోట్లతో గోదావరి నదిపై నిర్మించబడే యీ ప్రాజక్టు 21 లక్షల ఎకరాలభూమిని సాగుచేస్తూ 120 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది.

ముందుగా రు.17 కోట్ల పథకాన్ని ప్రభుత్వం చేపట్టగోరుతున్నదనీ,దానిని అతరువాత పెద్ద ప్రాజక్టుగా మార్చవచ్చుననీ మంత్రి అన్నారు.

తుంగభద్ర దిగువకాల్వ

తుంగభద్ర దిగువ కాల్వకింద ఆయకట్టు అభివృద్ధిపని కార్యక్రమం [illegible] ప్రకారం జరుగుతున్నదని మంత్రి అన్నారు. లభించే నీటిని సద్వినియోగానికి పూర్తిగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

నిజాంసాగర్ కాలువల్ని అభివృద్ధి పరిచి అదనంగా మరింత భూమిని సాగుకు తేవాలనే పథకం పరిశీలనలో ఉన్నది.

కడెం డాం దర్యాప్తు

కడెం డాంకు గండ్లు పడిన వ్యవహారాన్ని దర్యాప్తుచేసిన కమిటీ నివేదికపై ప్రభుత్వం పరుచర్యను గైకొంటున్నదని ఆయనన్నారు. కర్నూలు- కడప కాలువ తదితర ప్రాజక్టుల విషయమై అంచనాల కమిటీ నివేదికపైకూడ చర్య తీసుకోబడుతుందన్నారు.

డాం నిర్మాణంలో ఏమీ లోపం లేదని నివేదికలో ఉన్నదన్నారు.

నీటి పంపిణీని ఇరిగేషన్ సహకార సంఘాలు, పంచాయితీలకు అప్పగించడానికి ప్రభుత్వం అనుకూలంగా ఉన్నదని మంత్రి అన్నారు

- ప్రభుత్వం మీడియం మరియు మైనర్ ప్రాజక్టుల్ని నిర్లక్ష్యం చేయడంలేదన్నారు. చిన్న నీటివనరులకు యీ సంవత్సరం ఎక్కువ ఖర్చుపెట్టబడుతుందన్నారు.

వరద నివారణ పథకాలు

రాష్ట్రంలో వరద కంట్రోలు పథకాలకు రు. 3 కోట్ల కేటాయింపును తగ్గించరాదని కేంద్రప్రభుత్వాన్ని కోరామన్నారు.

డా॥ చెన్నారెడ్డి ప్రసంగం

అంతకుముందు డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు డా॥ ముత్తిరెడ్డి చెన్నారెడ్డి చర్చను ముగింపజేస్తూ ప్రాజెక్టుపనుల అంచనాల కమిటీల నిపార్సుల్ని అమలుజరపాలని ప్రభుత్వాన్ని కోరారు- కడెం డాంకు గండ్లుపడినకారణాల్నికూడ దర్యాప్తు చేసి రాష్ట్రంలో మళ్ళీ అలాంటివి జరగకుండా గట్టిచర్యల్ని గయికొనాలన్నారు- దర్యాప్తు నివేదికను ప్రభుత్వం సభముందుంచాలన్నారు.

ద్వితీయ ప్రణాళికలో చేర్చబడిన కొన్ని ప్రాజెక్టుల్ని తగ్గించి కొత్తవాటిని చేపట్టడం జరిగిందనీ అది మంచివర్ధతి కాదనీ ఆయనన్నారు.

'నాట్య శాస్త్రం' గ్రంథావిష్కరణం

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిచే

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు కేంద్ర రెవెన్యూ పౌరవ్యవహారాలమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఈసాయంత్రము "నాట్య శాస్త్ర"ఆవిష్కరణోత్సవం జరిపారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్-బి- రామకృష్ణరాజు అధ్యక్షతన ఆంధ్రయువతీ మండలి హాలులో ఈసమావేశం ఏర్పాటైంది- రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి, శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావులతో పాటు పెక్కురు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో భారత ప్రభుత్వ రిసెర్చి స్కాలర్‌గా ఉన్న శ్రీ పి.ఎస్.ఆర్.అప్పారావు సంస్కృతము నుంచి భరతనాట్యశాస్త్రమునుఆంధ్రీకరించి శ్రీకల్లూరి సుబ్బారావు (ఎం-ఎల్-ఎ-) కు అంకితంచేశారు- వీరు ఆంధ్రలో సుప్రసిద్ధదేశ సేవ చేసినవారు.

1026 పేజీలుగల ఈ గ్రంథము 36 అధ్యాయములుగా విభజించబడి నాటక (రంగ) మునకు సంబంధించిన అన్ని అంగములూ వివరిస్తుంది-

శ్రీ గోపాలరెడ్డి ఈ గ్రంథమును ఆంధ్రీకరించిన శ్రీ అప్పారావుగారికి అభినందనలు తెలుపుతూ ఈ గ్రంథము తన నిత్యత్వమును, విలువను నిలబెట్టుకొన్నదన్నారు. అయిదు సంవత్సరముల దీక్షతోకూడిన కృషి ఫలిత మీయాంధ్రీకరణమని పేర్కొన్నారు. శ్రీ కల్లూరి సుబ్బారావుగారికి చేసిన ఈ కృతిసమర్పణ సమంజసమైనదిగా వక్కాణించారు-

శ్రీ యతులు కాళేశ్వరరావు కల్లూరి సుబ్బారావుగారు ఎస్-ఆర్-అప్పారావుగారిని అభినందించారు.

సుప్రసిద్ధ నిర్మాత నటుడు శ్రీ కె-జగ్గయ్యకూడ ప్రసంగించారు-

కుమారి గీతా శేషాచలం, కుమారి అఖిలేశ్వరుల కూచిపూడి నాట్య ప్రదర్శనము సమర్పణ చేయబడినది- డా॥ బి- రామరాజు వందన సమర్పణతో సభ పర్యవసానమైనది.

—...—

హోలీసందర్భంగా మార్చి 25 న కసాయిదుఖాణాల మూసివేత

హైదరాబాద్, మార్చి 20

మార్చి 25 వ తేదీన హోలీపండుగ సందర్భంగా కార్పొరేషన్ ఆవరణలోని కసాయి దుఖాణాలన్నీ మూసివేయబడుతాయని కార్పొరేషన్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నది. ఈఆజ్ఞను ఉల్లంఘించిన వారిపై తగు చర్య గైకొనబడుతుంది.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్కు, మార్చి 20

ప్రారంభం	35 55
ముగింపు	35 59

శ్రీశైలం జల విద్యుత్పథకం మూడో ప్రణాళికలో చేర్పవచ్చు

నీలేరుపథకం పైపనియీయేడే ప్రారంభం

విద్యుచ్ఛక్తి శాఖ డిమాండ్లు ప్రతిపాదిస్తూ స్వగతి కృషి పట్లు మంత్రి శ్రీ జె. వి. సంతృప్తి

హైదరాబాద్, మార్చి 20

అతి చవుకగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అనువైన ప్రాజెక్టులలో ఒకటి అగు శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును మూడో పంచవర్ష ప్రణాళికలో చేర్చే అవకాశం ఉంటుందని నేడు రాష్ట్ర శాసనసభలో విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ప్రకటించారు.

ఈ ప్రాజెక్టును 84 కోట్ల ఖర్చుతో నిర్మిస్తే 5 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పత్తి జరుగుతుంది.

ఈవేళ విద్యుచ్ఛక్తి శాఖ డిమాండ్లను-మొత్తం 22 కోట్ల పైచిలుకు-శాసనసభలో ప్రతిపాదిస్తూ శ్రీ జె-వి-నరసింగరావు శ్రీశైలం ప్రాజెక్టు సర్వే అంతా జూన్ వాటికి పూర్తి కాగలదన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఆంధ్ర తెలంగాణప్రాంతాలకు లాభం చేకూరుతుంది-

నీలేరు ప్రాజెక్టు

నీలేరు జలవిద్యుత్పథకం వివరణాత్మకమైన సర్వే పూర్తయిందనీ పని యీయేడాదిలో ప్రారంభమౌతుందనీ ప్లాంటుపని ప్రారంభించడం తృతీయ ప్రణాళిక ప్రథమసంవత్సరంలో జరుగవచ్చుననీ కూడా శ్రీ జె. వి. పేర్కొన్నారు. ఈస్కీం తక్షణమే అమలు పరచకపోతే 1960-61లో 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తిలోటువర్షదగలదట

నీలేరుపథకం చాల చవకతో వెళ్ళిపోయే పథకం. దీనికై కిలోవాట్‌కు 600 రూపాయలచొప్పున వెచ్చించాల్సివస్తూంది. ఇక్కడ మొత్తం మూడు లక్షల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి సాధ్యపడుతుంది. మూడేళ్ళలో పథకం పూర్తవుతుంది. త్వరలో నే ప్లానింగ్ కమీషన్‌నుండి సాంకేతిక మంజూరీని పొందాలని రాష్ట్రప్రభుత్వం ఆతురపడుతున్నదనికూడా శ్రీ నరసింగరావు తెలిపారు.

డిమాండ్లను ప్రతిపాదిస్తూ శ్రీ జె-వి. నరసింగరావు రాష్ట్రంలో విద్యుదుత్పత్తి పథకాల అభివృద్ధిని ప్రస్తావించి ఇంతవరకు జరిగిన కృషి పట్ల సంతృప్తి వెల్లడించారు ఖర్చు తగ్గింపు కొరకు అనేక పద్ధతులవలంబిస్తూ ఆర్.సి.సి. స్తంభాలకు బదులు దారుస్తంభాలు వాడబడుతున్నాయనీ శ్రమదానంద్వారా కొంతఖర్చు మిగల్చబడుతున్నదనీ ఆయన చెప్పారు.ఉక్కుస్తంభాలకు బదులు ఆర్.సి-సి. స్తంభాలు వేస్తే రు- 25 చొప్పున, దారుస్తంభాలువేస్తే రు. 60 చొప్పున ఖర్చు మిగులుతుందని ఆయనప్రస్తావించారు.

శ్రమదానంద్వారా చిత్తూరు జిల్లాలో ఒక గ్రామం, కడపజిల్లాలో రెండు, గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయడానికి మూడు పథకాల్ని ప్రభుత్వం మంజూరుచేసిందని కూడా శ్రీ జె.వి. తెలిపారు. వీటి అనుభవంతో ఇలాంటి పథకాలు ఇతరచోట్ల కూడా చేపట్టబడుతాయని ఆయనఅన్నారు.

విద్యుదభివృద్ధ కృషి

ఏప్రిల్ 1 వ తేదీనుండి రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి బోర్డు ఏర్పాటవుతుందనీ దానికి ఏర్పాట్లు సాగుతున్నాయనీ మంత్రి తెలిపారు. ఈయేడాది ఆఖరులోగా మరో 300 గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభించగలదనీ కాగా మొత్తం 1500 గ్రామాలకు విద్యుత్తు లభించినట్లవుతుందనీశ్రీ జె.వి.అన్నారు. రాష్ట్రంలో మొత్తం 1600 గ్రామాలున్నాయి. తెలంగాణాలో 130 గ్రామాలకు విద్యుచ్ఛక్తి దొరికిందనీ యీ యేడాది వచ్చే యేడాది వందేసి గ్రామాలచొప్పున విద్యుత్ సౌకర్యాల్ని పొందగలవనీ ఆయనఅన్నారు-

రాష్ట్ర విద్యుత్ సంపత్తి

మొత్తంరాష్ట్రానికి 81250 కిలోవాట్ల విద్యుత్తు నుత్పత్తి చేస్తూ విశాఖట్నం, విజయవాడ, నెల్లూరు, హైదరాబాద్,రామగుండంలలో ఐదు థర్మల్ స్టేషన్లున్నాయనీ నెల్లూరులో 30 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల మరోస్టేషన్ ఏర్పాటునకు రెండోప్రణాళికలో అవకాశం కల్పించబడిందనీ శ్రీ జె వి, తెలియజేశారు.

మాన్‌ఖండ్, తుంగభద్ర ప్రాజెక్టులప్రథమదశపనులు పూర్తయ్యాయి, దీనిద్వారా రాష్ట్రానికి 14875 కిలోవాట్లశక్తి లభిస్తున్నది. ఈ యేడాది అదేశక్తిగల మరోరెండు యూనిట్లు అక్కడ పనిప్రారంభిస్తాయని ఆయన అన్నారు. [4 వ పేజీ చూడుడు]

నేడే గాంధీభవన్ హాలులో సా॥ 6-30 గం॥లకు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామంత్రి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారి

సమక్షములో

అపూర్వనృత్యములు: గానకళా ప్రదర్శనములు జరుగును.

పాల్గొనువారు: సుప్రసిద్ధగాయనీమణి

టి. సూర్యకుమారి

తదితరులు

ప్రవేశము: నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు కొనుగోలుదార్లకు మాత్రమే.

వివరములకు: ఈ కింద సుదాహరించినవారిని సంప్రతించండి.

1. శ్రీ వి. కె. దొరైరాజ్, ప్రెసిడెంటు, కల్చరల్ అసోసియేషన్ బోర్డు ఆఫ్ రెవెన్యూ, హైదరాబాదు.

2. పాసులకు: 1. స్పెషల్ పబ్లిసిటీ, M. N. అబ్బాసీ, ఫతేమైదాన్ 2. కలెక్టర్స్ ఆఫీసు, హైదరాబాదు.

చైనాను యెదిర్చి లాసాలో సమరం

ముందుగా శాంతి యుత ప్రదర్శనలతో ప్రారంభమైనట్లు వార్తలు

న్యూఢిల్లీ, మార్చి 20

టిబెట్ రాజధాని లాసాలోని భారతకాన్సల్ జనరల్ కార్యాలయానికి సమీపంలోనే సమరంప్రారంభమయినదని యిక్కడికి సమాచారంచేరినట్లు విదేశాంగవ్యవహారాలశాఖ ప్రతినిధి అన్నారు.

టిబెట్ రాజధానిలోనూ, ఆ చుట్టాపట్ల ఉద్రిక్తత గతకొద్ది రోజులుగా పెరిగినదనీ, పరిస్థితి విషమించి సమరం ప్రారంభమైనదనీ యిక్కడకు తెలియవచ్చింది.

చైనాపరిపాలనకు వ్యతిరేకంగా విస్తృతమైన ప్రదర్శనలుజరుగుతున్నవని కాలిపాంగ్‌నుండి వార్తచేరింది. నిన్నటివరకూ ప్రదర్శకులు శాంతియుతంగా ఉన్నారనీ, నేడేదౌర్జన్య చర్యలకు పూనుకొన్నారనీ తెలుస్తున్నది-

modern wear
NEEDS
PROFESSIONAL CARE
SEND IT TO
FASHIONS
ELECTRIC DRY-CLEANERS

శాసన మండలికి ఉపఎన్నిక

ఏప్రిల్ 19న పోలింగ్

హైదరాబాదు, మార్చి 20

వర్కాల్స్ నియోజక వర్గం నుండి శాసన మండలికి ఉప ఎన్నిక కార్యక్రమం ప్రకటించ బడింది. ఈ స్థానం శ్రీ పి. సంగారావు వాయుదు మృతి కారణంగా ఖాళీ అయింది.

నామినేషన్లకు ఆఖరుతేది నేడే; పరిశీలన 23; ఉపసంహరణలకు గడువు 26వ తేదీ, పోలింగ్ ఏప్రిల్ 19.

శ్రీ కృష్ణమీనన్‌తో దాగ్‌చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 20

ఐక్యరాజ్య సమితి కాశ్మీర్ ప్రత్యేక ప్రతినిధి గున్నార్ జార్నింగ్ నిన్న భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌తో రక్షణమంత్రిత్వశాఖ కార్యాలయంలో కలిసి ఒక గంటసేపు చర్చించారు.

కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ ఎం. కె. దేశాయి కూడా హాజరయ్యారు.

కామన్వెల్త్ దేశాల కాశ్మీర్ ప్రతినిధి సర్ రోనాల్డ్ మాసన్ వివరాలను శ్రీ మీనన్ వివరించారు.

ఉక్కుఉత్పత్తి విధానాల పరిశీలన

వైదేశిక భారత ప్రభుత్వ బృందం పయనం

న్యూఢిల్లీ, మార్చి 20

వైదేశిక ఆసియాలో ఉక్కుపరిశ్రమ నిర్వహణను పరిశీలించే నిమిత్తం భారత ప్రభుత్వం నియుక్తమైన బృందం ఒకటి 17వ తేదీన న్యూఢిల్లీనుండి బయలుదేరి వెళ్ళింది. ఈ బృందానికి ఉక్కు, గనులు ఇంధనం మంత్రిత్వశాఖ ఉపకార్యదర్శి శ్రీ కె. ఎన్. రఘుపతి నాయకత్వం వహించారు. ఈ బృందం జపాన్‌లో మొదట ఆగి, తైయువాన్, టెన్షాంగ్, పింగ్‌షాంగ్ లోని యంత్రాలను ఉత్పత్తి చేసే కార్ఖానాలను పరిశీలిస్తుంది. అసామలో ఒకవారం రోజులు ఉంది, "లోపాన్ కొలుములు" పద్ధతిగా నిర్వహించబడుతున్నవి. ఉక్కు కార్ఖానాలకు కావలసిన యంత్ర సామగ్రి [illegible] ఉత్పత్తిచేయ[illegible] పరిశీలిస్తారు

జాతీయాభివృద్ధి మండలి

ఏ. 3, 4 తేదీలలో సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 20

జాతీయాభివృద్ధి మండలి ఏప్రిల్ 3, 4 తేదీలలో మా అవసరమైతే ఏప్రిల్ 5వ తేదీన న్యూఢిల్లీలో సమావేశమౌతుంది. రాష్ట్రాల ముఖ్యమంత్రులు లోక్సభ సమావేశాలు మార్చి 28, 29 తేదీలలో జరుగవలసిన ఈ సమావేశం ఏప్రిల్ 3, 4 తేదీలకు మార్చబడింది.

1958 నవంబరులో ఢిల్లీలో జరిగిన ఈ మండలి లోగడ సమావేశంలో ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారం, సహకార విధానాలపై ఆమోదించిన తీర్మానాలపై తీసుకున్న చర్యలను ఈ సమావేశంలో [illegible] ఆహార పరిస్థితి, వ్యవసాయోత్పత్తుల పరిస్థితికూడ చర్చకు రాగలవు. తృతీయ ప్రణాళికకు సంబంధించిన సమస్యల పరిశీలనకు లోగడ సమావేశం వెలువరించిన నిర్వహణ బృందాలు జరిపిన ప్రాథమిక పరిశీలనలు కూడ ఈ సమావేశంలో చర్చించబడగలవు.

స్వామి చిన్మయానంద అధ్యాత్మయజ్ఞం

హైదరాబాద్, మార్చి 20

స్వామి చిన్మయానందజీ పరోక్షదేవి హాలులో మార్చి 25 నుండి ఆరు రోజుల అధ్యాత్మయజ్ఞం జరుపబడుతుంది. మొదటి రోజున సాయంత్రం [illegible] గంటలకు [illegible] నాటక, నృత్య పోటీలు, గీతా ఉపనిషత్ పఠనపోటీలు నిర్వహింపబడుతాయి.

కార్యక్రమంతీరు: మార్చి 28న కర్తవ్యభవన, 27న ఆనందవిదర్శన మార్చి 29న హరికథ, 30న సమష్టి ఉపనయనాలు (ఉదయం 7 గంటలు) అదే రోజు ఉదయం 10 నుండి 1 గంటవరకు సాయంత్రం 6 నుండి 9 వరకు శాస్త్రవిచారణ, 30వ తేదీన ధర్మపరిషత్తు.

నేటి సాయంత్రం స్వామిచిన్మయానంద ఆధ్వర్యంలో భారత ధర్మచిత్ర రచనా ప్రదర్శనకు తిలక్ స్మారక్ మందిరంలో ప్రారంభోత్సవం జరిపారు. ఈ చిత్రప్రదర్శనం వారం రోజులపాటు ప్రతిదినం సాయంత్రం 6 నుండి 9 వరకు తెరచి ఉంటుంది.

కాంగ్రెసు పార్టీనుండి శ్రీ బియానీ తొలగింపు

బొంబాయి, మార్చి 15

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి మాజీ మంత్రి శ్రీ లాల్ బియానీని పార్టీనుండి తొలగించినట్లు, ఆయన బొంబాయి రాష్ట్రాన్ని విభజించాలని తీర్మానించి అగౌరవపరిచారని ఒక తీర్మానంలో పేర్కొన్నదిండి.

విశాఖపట్నం పాత్రికేయుల కథనం ప్రకారం ఉ 10-15 నుండి ఉ 6-54 రా. 7-[illegible] నుండి 8-59 వరకు (శాలివాహన శకము: 80-12-1881) 1959 మార్చి 21 శనివారము.

ఆవ్యంతాలు

"తమ తమ దేశాల్లో పార్టీ రాజకీయాల పేరుతో తగవాలను ప్రారంభించిన వారు "అయ్యో వారిని ఎన్ను కోకండి, నన్నే ఎన్ను కోండి" అని అంటారు. చివరికి ఈ విధంగా గ్రామాలలో క్షుద్ర స్వార్థం, దేశంలో పార్టీ రాజకీయాలు, చివరికి ప్రపంచంలో ద్వేషం, భయం పెల్లుబికి పెంపొందుతాయి. ఈ విధంగా తగవాలతో కూడిన సువ్యవస్థిత ప్రణాళిక ఆరంభం అయిగుతుంది. శాంతి, సుఖాలకు ప్రణాళికలు సిద్ధమౌతాయి. వాటి పరిణామం చివరికి తిరగబడుతుంది."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 మార్చి 21

శనివారము

మన రాష్ట్రములో చిన్న నీటి వనరులు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నీటి వనరుల పద్దుమీద జరిగిన చర్చ సందర్భములో పలువురు సభ్యులు చిన్న నీటి వనరులను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను గూర్చి ఉద్ఘాటించియున్నారు. ఈ ఉద్ఘాటన చాల సమంజసమైనది; మరియు మిక్కిలి ముఖ్యమైనది. అందుచేత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ విషయమై శ్రద్ధ వహించి, తగిన యేర్పాటులు గావించుట అత్యంత ఆవశ్యకము.

ఈ పద్దుమీద రాబోవు సంవత్సరము జరుగవలసిన ఖర్చును శాసన సభలో ప్రవేశపెట్టుచు, ఇరిగేషన్ శాఖా మంత్రిగారు చేసిన ప్రసంగము గమనించదగియున్నది. ఈ ప్రసంగము వలన మన రాష్ట్రములో నీటి వనరులను అభివృద్ధి చేయవలసిన సమస్యయొక్క తీవ్ర స్వరూపము స్పష్టమగుచున్నది ఈ మార్గమున ఇంకను ఎంతయో పని జరుగవలసియున్నదని వెల్లడి యగుచున్నది. గత సంవత్సరము కడం ప్రాజెక్టు కొట్టుకొనిపోయియుండెను. ఇందువలన యీ ప్రాంతానికి అపారమైన నష్టము జరిగినది. ఈ ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ఒక కోటి ఆరువది లక్షల రూపాయలు కావలెనని ఇరిగేషన్ మంత్రిగారు వెల్లడి చేసియున్నారు. ఇందువలన కడం ప్రాజెక్టులో జరిగిన నష్టము ఎంత తీవ్రమైనదో విశదమగుచున్నది. మంత్రిగారి ప్రసంగములో పోచంపాడు ప్రాజెక్టును గూర్చి ప్రస్తావన కలదు. ఇంకను పోచంపాడు ప్రాజెక్టుగూర్చిన తుది అంచనాలు ప్రణాళికా సంఘానికి పంపలేదని తెలియుచున్నది సత్వరమే ప్రణాళికా సంఘము యొక్క ఆమోదము పొందుటకు ప్రభుత్వము గట్టి ప్రయత్నము చేయవలసి యుండును. పోచంపాడు తెలంగాణ ప్రజలకు ముఖ్యాతి ముఖ్యమైన ప్రాజెక్టు. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలము లోనే యీ ప్రాజెక్టు పని ప్రారంభించుట జరుగగలదని గట్టివల ముఖ్యమంత్రిగారు ఉద్ఘాటించినట్లు కొన్ని వార్తలు తెలిపినవి. కావున యీ విషయమై తగిన కృషి జరిగి, సత్వరముగా పని ప్రారంభము కాగలదని ఆశించుచున్నాము.

మంత్రిగారి ప్రసంగములో ఇప్పటివరకు చిన్న నీటి వనరుల అభివృద్ధి కొరకు జరిగిన ఖర్చు వివరాలను తెలియచున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళిక యొక్క మొదటి, రెండు సంవత్సరాలలో ఎనుబదియేడు లక్షల డెబ్బదినాలుగు వేల రూపాయలు మాత్రమే ఖర్చు చేయగలిగినామని మంత్రిగారు తెలిపియున్నారు. ఇది గమనించదగిన విశేషము. చిన్న నీటి వనరుల అభివృద్ధివిగూర్చి ఇంతోధిక శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకత స్పష్టమగు చున్నది. మొదటి రెండు సంవత్సరాలలో జరిగిన ఖర్చు యేమంత యితమైనదా కాదని విశదమగు చున్నది. మూడవ [illegible] సంవత్సరములో [illegible] లక్షల రూపాయలు పదునేడు లక్షల రూపాయలు పూర్తిగా సక్రమముగా ఖర్చు చేయబడి, సద్వినియోగము కాగలవని ఆశించుచున్నాము.

చిన్న నీటి వనరులను సక్రమముగా అభివృద్ధి చేసినందు వలన మన ఆహారోత్పత్తిలో ప్రశంసనీయమైన పెరుగుదలను సాధించుటకు మంచి అవకాశము కలదు. తెలంగాణములో చిన్న నీటి వనరుల అభివృద్ధి చాల సంవత్సరాల నుండి నిర్లక్ష్యము చేయబడియున్నది. కుంటలు, చెరువులు తెగిపోవుట ప్రతి సంవత్సరము తెలంగాణా జిల్లాలలో విరివిగా జరుగుచున్నది. కొన్ని నూర్ల సంవత్సరాల క్రింద కాబోలు నిర్మాణమైన యీ నీటి వనరులు సరియైన మరమ్మతు చేయనందువలన యీనాడు మంచి స్థితిలో లేవు. ఈ నీటి వనరులను అభివృద్ధి చేసినందు వలన తెలంగాణ రైతుకు అపారమైన సహాయము జరిగి, అధిక ఆహారోత్పత్తి ఉద్యమానికిదోహదము కలుగగలదు. ఈ విషయమై తెలంగాణ ప్రాంత శాసన సభ్యులు తెలిపిన అభిప్రాయాలను గమనించి, చిన్న నీటి వనరుల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించగలదని ఆశించుచున్నాము. ఈ నీటి వనరులక్రింద సాగుబడియగు ఆయకట్టునుగూర్చి సరియైన అంచనాలు వేసి, అవసరమైన వివరాలను పూర్తిగా సేకరించి, ఇందుకొరకు కేటాయించు ప్రతి పైసా సక్రమముగా ఖర్చు చేయుటకు గట్టి యేర్పాటులు గావించవలెను.

గవర్నర్ సచార్ శ్రీమతి

లలితాసచార్ పర్యటనము ముగించుకొని నిన్న హైదరాబాద్ [illegible] వచ్చారు.

మధ్యపెన్షార్ ప్రణాళికకై రు. 380లక్షల ఖర్చు అంచనా

84వేల ఎకరాలకు నీటి సప్లయి కల్పించగల తుంగభద్ర ఎగువ కాల్వపథకాంతర్భాగం

న్యూఢిల్లీ, మార్చి 20

తుంగభద్ర ఎగువ కాల్వపథకంలో అంతర్భాగమైన మధ్యపెన్షార్ ప్రణాళిక క్రింద రూ. 380లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ప్రథమ దశలో ఖర్చు రూ. 286 లక్షలు.

లోకసభలో శ్రీ వాగిరెడ్డి, శ్రీ రామమ్ ప్రశ్నకు ఇరిగేషన్ మరియు విద్యుత్తుశాఖ ఉపమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ లిఖితంగా జవాబిస్తూ పైవంగల వెల్లడించారు ఈ ప్రణాళిక క్రింద మొత్తం సుమారు 84 వేల ఎకరాలు పాగుతోకి రాగలదని, ప్రథమ దశ పూర్తి కాగానే తుంగభద్ర ఆయకట్టు ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యాలు ఏర్పాటు కాగలవని ఉపమంత్రి అన్నారు రాష్ట్రప్రభుత్వం దశలవారీగా నిర్మాణ కార్యక్రమాన్ని ఇంకా రూపొందించవలదని, కార్యక్రమం మీద, డబ్బు లభించడంమీద నిర్మాణం పూర్తి కావడం ఆధారపడి ఉంటుందని ఉపమంత్రి చెప్పారు

న్నచౌకరకం విద్యుదుత్పాదక యంత్రాలు

కొండవాగులుమండి జలవిద్యుత్తును ఉత్పత్తి చేయగల చిన్న చిన్న చౌకరకం యంత్రాలను రూపొందించడం కోసం కేంద్ర జలవిద్యుత్తు కమిషను 1958లో కృషి ప్రారంభించినదని కేంద్ర నీటిపారుదల విద్యుత్తుశాఖ ఉపమంత్రి శ్రీజయసుఖలాల్ హాథీ లోకసభలో జవాబిచ్చారు.

కొండలలో ప్రచారక్రింద ఇండియా ప్రభుత్వం బిటిషు ఇంజనీరు శ్రీ ఆలన్ మాంక్ వాట్‌ను ఇండియాకు పంపించి యీపనిలో నియోగించిందనీ, 1958 జూన్‌లో తన ఉద్యోగ కాలపరిమితి తీరిపోగానే ఆయన తిరిగి వెళ్ళిపోయారనీ అయితే యీ పని ఇంకా సాగుతూనే ఉందనీ శ్రీ హాథీ [illegible] లోక సభలో వాట్లను ఉత్పత్తి [illegible] కలిగిన [illegible] విద్యుత్తును ఉత్పత్తి చేయగల యంత్రాలను గూర్చి పరిశోధన జరుగుతోందనీ అందువల్ల యీయంత్రాలు ఖరీదు ఎంత వుండేది ఇప్పుడే చెప్పడం సాధ్యంగాదనీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక మొదలు 86లో వాట్లవరకు విద్యుత్తును ఉత్పత్తి చేయగల యంత్రాలను గూర్చి పరిశోధన జరుగుతోందనీ [illegible] శ్రీ కె. ఎన్. [illegible] లోకసభలో శ్రీ రాయబారి పానమరెడ్డి తదితరులు ప్రశ్నలు వేశారు

శ్రీవైద్యామృతికి సంతాపసభ

హైదరాబాద్, మార్చి 20

నిన్న తిలక్ స్మారకమందిరంలో రాష్ట్రీయ సేవ మండలి ఆధ్వర్యంలో శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సంతాపసభలో హైదరాబాదు శాసనసభ మాజీస్పీకర్ శ్రీ కె. ఎన్. వైద్యాకు శ్రద్ధాంజలి సమర్పించబడింది.

స్వర్గీయ వైద్యా చిత్రపటానికి పుష్పమాలలు వేశారు.

స్వామి రామానందతీర్థ (ఎం. పి.) శ్రీ వైద్యాతో తనకుగల పాన్పిన హృదయపూర్వకతను గుర్తుకొని ఆయనగుణ వైదుష్యాన్ని వివరించారు. రాష్ట్రీయ సేవ సభ ప్రతిపక్ష శాసనసభ్యుడు శ్రీ రావిపాటి రామయ్యరెడ్డి శ్రీ వైద్యా స్పీకర్‌గా చూపిన నిష్పక్షపాతాన్ని అభినందించారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సహకారమంత్రి మొహిదీనవాజ్ జంగ్ కమ్యూనిస్టు నేత మంత్రి శ్రీ ఎం. నరసింగరావు డా. రాజాబాయి సత్యలేకర్, పండితనరేంద్రజీ కూడా శ్రద్ధాంజలు అర్పించారు.

సంతాప తీర్మానం ఆమోదించబడింది. సభ్యులంతా రెండు నిముషాలు నిలుచుండి మౌనప్రార్థన చేశారు.

రష్యా ప్రతినిధివర్గం స్వదేశ ప్రయాణం

కొత్తఢిల్లీ, మార్చి 20

రష్యా సుప్రీం సోవియట్ అధ్యక్షమండలి సభ్యుడు వి. వి. అంద్రియేవ్ నాయకత్వాన భారతదేశంలో మూడు వారాలు పర్యటించిన ప్రతినిధివర్గము నిన్న స్వదేశానికి ప్రయాణమై వెళ్ళింది.

విమానాశ్రయంలో రష్యా ప్రతినిధి వర్గానికి గమనశాఖ మంత్రి వి. వి. గిరి [illegible] మానవ గమనశాఖ మంత్రి [illegible] విదేశాంగశాఖ [illegible] రాయబారి శ్రీ కె. వి. ఎస్. మీనన్ ఢిల్లీలోని రష్యా రాయబారి పానమరెంకో తదితరులు ప్రముఖులు వీడ్కోలిచ్చారు

ఇండియా పాకిస్తాన్లకు బ్రిటన్ ఇచ్చేధనం

కొందరు ఉద్యోగుల పింఛన్లు అలవెన్సులకై

లండన్, మార్చి 20

మాజీ భారత బర్మా సర్వీసులలోని కొందరు సభ్యులకు పింఛన్లు అలవెన్సుల రూపంలో ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలకు బ్రిటన్ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తున్న ధనం 1959 - 60 లో 69564 10 పౌండ్లింగులుంది ప్రస్తుత సంవత్సరంలో యీ మొత్తం 7128810 పౌండ్లింగులని తేల్చబడింది.

బిహార్‌లో మద్యనిషేధం

సలహా బోర్డు నియామకం

పాట్నా, మార్చి 20

బిహార్ ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలుపరచడానికి నిష్పక్షపాతంగా ఎలా ఎప్పుడు ఎక్కడ ప్రారంభించి నిర్వహించ తేయాలో సల్హా ఇవ్వడానికి ఒక బోర్డును నియమించినట్లు ఎక్సయిజు శాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణకాంత్ సింగ్ నిన్న బిహార్ శాసనసభలో ప్రకటించారు-

ముఖ్యమంత్రితో మాట్లాడే నేను ప్రకటనలు చేస్తాన్నా

గోవాడ సన్మానసభలో వ్యవసాయమంత్రి శ్రీతిమ్మారెడ్డి ప్రస్తావన: వెండినాగలి బహూకరణ

[స్వ. వి.]

తెనాలి, మార్చి 20

గోవాడ సంతాయతీ భవన శంకుస్థాపన శాస్త్రి వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిచే యీనెల 15వ తేదీన జరుపబడినది. సభకు శ్రీ పాపట్లూరి వెంకయ్య అధ్యక్షత వహించారు. సంతాయతీ అధ్యక్షులు శ్రీ తుమ్మల జానయ్య మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. పదిమంది పాపట్లూరి శాలువ మరమ్మతులేయించి తపాయువనియు గోవాడ గ్రామమునకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయించవలసినదని సన్మాన పత్రములో కోరబడినది.

సభ జరిగిన బహిరంగసభలో శ్రీ తిమ్మారెడ్డికి వెండినాగలి బహూకరించి సన్మాన సభాధ్యక్షులు శ్రీ వంటి శాఖాధ్యక్షులు వాగీశ్వరరావు సన్మానించారు. సన్మాన సంఘం తరపున శ్రీ అత్తిచేటి లక్ష్మీనారాయణగారు స్వాగతపత్రం చదివారు.

సన్మానసభకు శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి ప్రారంభించారు. కారీ ఎత్తున వర్షాధారకలు వేస్తున్నామే గాని ఎంతఖర్చుపెట్టినా ప్రజలలో చైతన్యం కూన్యంగా ఉందనీ వర్షాలకు మేలు కలిగే వర్షాధారకలు తయారు చేయాలనీ శ్రీ గోపాలకృష్ణమూర్తి అన్నారు. శ్రీ తిమ్మారెడ్డి పదవులకు ఆశపడక ఆత్మవిశ్వాసంతో పనిచేస్తున్నారని మా నమ్మకం, రైతుకూలి సమస్యల పట్ల ఆయన చాలా శ్రద్ధతో పనిచేస్తున్నారు- రైతులలో విప్లవం తేవాలని కాంగ్రెసుపార్టీ తీర్మానం చేసింది. దానిని అమలుపరచుమని ఒకపార్టీ వారు అంటున్నారు. మిగిలినవారు చూస్తూ వూరుకున్నారు- రకరకాల అభిప్రాయాలు వస్తున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో 3-4 ఎకరములు గలవారు 67 శాతం 68 శాతం వున్నారు- 15 ఎకరాలలోపువారు 90 శాతం మాత్రం వున్నారు- [illegible] గరిష్ఠ [illegible] పోవాలి అక్కడివారి అభిప్రాయాలు తెలుసుకోవాలి అని శ్రీ గోపాలకృష్ణమూర్తి సూచించారు- పేర్కొంటూ ఆపాన్ పడ్డతిపోయి యిప్పుడు చైనా పడ్డతి వస్తున్నది. చైనావారు 484 బస్తాలు పండించినవారేగాక [illegible] కొంటున్నారు అని అనుచు అన్నారు. సహకార వ్యవసాయం విదేశములలో విఫలమయినది- యుగోస్లేవియాలో దానిని రద్దుచేసి రైతుల ద్వారా పండించుచున్నారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ మేడూరి వాగీశ్వరరావు [ఎం ఎల్- ఏ] గారు మాట్లాడుచు భూసంస్కరణలు చేస్తామని కాంగ్రెసు చెప్పింది. భూసంస్కరణల వల్ల జిల్లాకు పదిమంది మా శ్రీ మే పట్టపోతారేమో. మరి భూ సంస్కరణల వల్ల తప్పేమిటి ఎవరికో ఒకరికి పట్టు పట్టుకు లేపేరికాదుకదా కాంగ్రెస్ వర్షాధారకలలో భూ సంస్కరణలు చెప్పి వారుకదా, ఇప్పుడు వ్యతిరేకించినే ఏమి చెప్పాలి? అన్నారు- భూ సంస్కరణంవల్ల వర్షాలకు ఫలాలు ఇబ్బందికమవుతవని బుజువుచేస్తే వర్షాలలో మార్పువచ్చి ఆందోళన కచ్చిన వాడు ప్రధాని నెహ్రూమనంతిచెడ్డిని మార్చవచ్చునని ఆయన పేర్కొన్నారు-

శ్రీ లావు అంకమ్మ భూసంస్కరణము, సమష్టి వ్యవసాయము వ్యతిరేకించారు. శ్రీ వి- శ్రీ రాములు [ఎం ఎల్ -ఏ-] శ్రీ గోపాలచారి శ్రీ వరహరి కూడ మాట్లాడారు- మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఇలా వర్ణించారు:

"నాకు 23 సంవత్సరముల నుండి గోవాడ గ్రామముతో సంబంధము ఉన్నది- ఈ గ్రామం జాతీయ కార్యాలకు పేరు పొందినది- ఇప్పటికంటె లేపు వర్షాలకు మేలు పడయినా చేయగలగడమే ముఖ్యం పొగాకు పండించిన రైతులకు పెట్టినపెట్టుంది చాలే దంటున్నారు- పసుపుపండించిన వాడు కూడ అలేలంటున్నాడు అన్నిగా [illegible] పడిపోయినవారి [illegible] రాలకాగడం [illegible]- దేశానికి పేరు [illegible] గల పంటలు పండించే రాష్ట్రం మనది- వర్షాలని చెప్పి మాటలు చెప్పి వాటిని అపార్థం చేసుకుని మాట్లాడితే మనము రాలద్రోహము చేసినవారమౌతాం- మీకు ఏదైన అభిప్రాయ భేదం వస్తే దానిని క్రమంగా చెప్పాలి. నేనేది మాట్లాడినా ముఖ్యమంత్రితో సంప్రతించే మాట్లాడుతాను; ముఖ్య విషయాలు సంజీవరెడ్డిగారితో సంప్రదించకుండ మాట్లాడను- ఆయనకు వాకంటె రైతుసమస్యలు బాగా తెలుసు. ఆయనతరాలకాలం వ్యయగాం వ్యవసాయంలో ఉన్నారు. ఆయనకు రైతుల సమస్యలు ఎక్కువగా తెలుసు. ఎప్పుడు రైతు క్షేమం కూడా ఆలోచిస్తారు- గ్రామ మన్యులు, ప్రజాసమాజాలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చుటకు యువకులు ఎక్కువగా కృషి చేయవలసి ఉంది" పిదప శ్రీ శివరామకృష్ణయ్య అధ్యక్షతనములో సభ ముగిసినది- మంత్రి గౌరవార్థం శ్రీ పాపట్లూరి వెంకయ్యగారు అల్పాహార విందు చేశారు.

హైద్రాబాద్‌లో సేవా సదనం, సంస్కృతి కేంద్రం

అమరజీవిస్మారక చిహ్నాలుగా నెలకొల్పాలని అభ్యర్థన

టిటాపూర్, మార్చి 20

స్థానిక ఆంధ్రసేవాసమితి ప్రచారసభా ఆధ్వర్యాన అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు 59 వ జయంతి సభ మన వంగ రాష్ట్రనివాసులందరి జరుపబడింది

చిరంజీవి [illegible] లింగరాజు శ్రీ విశ్వనాథ కవి కృతమగు "ఆంధ్రీ" గేయాన్ని, అభినవ తిక్కన కవికృతమగు "తెలుగుతల్లి" గేయాన్ని భక్తి పురస్సరంగా ఆలాపించారు. శ్రీ విశ్వనాథ కవి అమరజీవి చిత్రానికి పుష్పమాలాలంకరణచేస్తూ ఇలా మాట్లాడారు. "ఆంధ్ర త్యాగి ఆంధ్ర ప్రజా హృదయత్యాగి సర్వాంధ్రకు అత్యుదయ మార్గదర్శకులైన, ఆశీర్వదించుటకు ప్రపంచానికి అమరజీవిని విస్మరించకుండా ఉండాలంటే, ఆంధ్రరాష్ట్రంలో శ్రీరాములుగారి విగ్రహాలు ఒక వేదికపైన, ఒక సమష్టి కేంద్రాన్ని [illegible] ప్రభుత్వమూ [illegible] నిర్వహించాలి "[illegible] దేశభక్తి మహాత్ముడు [illegible] "అమరజీవి" [illegible] జాతికే ఆదర్శమూర్తి! [illegible] మన మధ్య అవతరిస్తే, ఆంధ్ర [illegible] అమరజీవి కాగలరు!."

చిరంజీవి కృష్ణమూర్తి "రసమయ రామాయణ" సంకీర్తనతో సభముగిసింది. సాయంకాలం బాలికలకు శ్రీ తెరంబావికే మిఠాయిలు పంచిపెట్టబడినవి.

70సంవత్సరాల వరుడు, 15ఏండ్ల వధువు!

బందువర్గంలో అలజడి

అభ్యర్థనలు

హైదరాబాద్, మార్చి 20

శ్రీ పూస్కూరి రామచంద్రరావుగారు వరంగల్లు జిల్లా జనగామ తాలూకా అత్మకూరు గ్రామ నివాసి, గొప్ప వకీల్ గారు, వంకలకొండి ఎకరములు భూసామి కూడా. వెలమ కులస్థుడు హైదరాబాదు నాంపల్లిలో భూజాగీరు పొందిన కులస్థుడు కూడ- వీరికి వయస్సు మచ్చుకు 70 సంవత్సరములు- వీరికి ఏడుగురు కొడుకులు, కొడుకులు మనుమలు మనుమరాండ్రు మొత్తం 30 మంది ఉండగలరు. తీర్థ వ్యాధి పీడితురాలై వీరి ధర్మపత్ని రెండేళ్ళ క్రిందట చనిపోయినది- తెనాలి దగ్గర గల ఒక గ్రామానివాసినిఅగు 15సంవత్సరాల బాలికను వివాహము చేసికొని 3 రోజుల క్రిందట హైదరాబాదు వచ్చి వారు-దీనితో బంధువర్గములో అలజడి ఆప్తవర్గములో ఆశ్చర్యము కలిగినది- (ఆ-వి-)

ముద్రాసుకు మన నదీ జలాల తరలింపు

ప్రతిపాదనను దక్షిణ జోనల్ కౌన్సిల్ పరిశీలిస్తున్నదట

మద్రాసు, మార్చి 19

గోదావరి కృష్ణానదుల అవసరములు లేని మద్రాసు రాష్ట్రంలోని ఉత్తర జిల్లాలలోని మెట్టప్రాంతాల పేర్కొని నదీ జలాలు తరలించే పథకాన్ని దక్షిణ జోనల్ కౌన్సిల్ తీవ్రంగా ఆలోచిస్తున్నదని మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కళ్ళకుడి నేడు రాష్ట్రశాసన సభలో ఇరిగేషన్ శాఖ పద్దు లిప్రవేశపెడుతూ అన్నారు.

మద్రాసు రాష్ట్రంలోని నదీజలాన్ని తాము పూర్తిగా వినియోగించుకొంటున్నామని, అలా వినియోగించుకోలేని ఆంధ్రప్రదేశ్, కేరళ వైపు యిప్పుడు చూస్తున్నామనీ అయనన్నారు.

ఆంధ్ర సిమెంటు కంపెనీలోని ఇరవై కార్మికుల సమ్మె

విజయవాడ, మార్చి 20

తొలగించి వేయబడిన 800 మంది వర్కర్లను తిరిగి పనిలోకి తీసుకోవలసిందిగా కోరుతూ ఆంధ్ర సిమెంటు కంపెనీ కార్మికులు 1-00 మంది నేడు సమ్మెకు దిగారు.

ఆంధ్ర సిమెంటు కంపెనీలో రోజుకు 600 టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతున్నది.

విజయవాడలోని సిమెంటు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వెయ్యిమంది కార్మికులు అర్థరాత్రివరకు [illegible] పెట్టారు [illegible] గత వారం [illegible] సమయంలో పనిచేస్తున్న [illegible] 800 మంది యీ ఉదయంనుండి సమ్మెకు దిగారు.

సిమెంటుఉత్పత్తి తగ్గిపోయిందన్న కారణం చూపి యాజమాన్యంవారు 815 మంది వర్కర్లను గతవారములో తొలగించి వేశారట

అగ్నిప్రమాదంలో 2 లక్షల నష్టం

ఒక స్త్రీ మృతి, పదిమందికి గాయాలు

జబల్పూరు, మార్చి 20

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలో నర్సింగపూర్ జిల్లాకు చెందిన సామ్నాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి 140 గృహాలు దగ్ధం కాగా ఒక స్త్రీ మరణించింది. మరో పదిమంది గాయపడ్డారు.

అస్తిపట్టం 2 లక్షలు ఉండవచ్చునని కాచించబడుతున్నది. తక్షణ సహాయానికై వెయ్యి రూపాయలు మంజూరు అయ్యాయి.

పశ్చిమ రాజ్యాల విదేశాంగ మంత్రులసభ

వాషింగ్‌టన్‌లో మార్చి 31 నుండి

జెనీవా, మార్చి 19

బ్రిటన్, ఫ్రాన్సు, యునైటెడ్ స్టేట్సు, పశ్చిమ జర్మనీల విదేశాంగ మంత్రులు వాషింగ్‌టన్‌లో మార్చి 31 నుండి ఏప్రిల్ 1వ తేదీవ సమావేశం కాగలరని ఇక్కడ అధికారవర్గాలు మాట్లాడుతున్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు యాదగిరి గుట్టకు బయలుదేరి వెళ్ళి రాత్రి 10-30 గంటలకు హైదరాబాద్ తిరిగివస్తారు. మార్చి 21 శనివారం తిరిగి వస్తారు. మార్చి 26 ఉదయం తిరిగి వస్తారు.

తెలంగాణ గీత సంఘ ముఖ్యుల సమావేశం

హైదరాబాద్, మార్చి 20

తెలంగాణ ప్రాంతపు అన్ని జిల్లాల గీత పనివారల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్యుల సమావేశము ఎం- ఎల్-ఏస్- క్వార్టర్సులో 29వ తేదీన జరుగును. ఇందులో గీత సంఘ అభివృద్ధి, సభ్యత్వం పెంచుట, గీత సహకార సంఘాల పరిస్థితి అబ్కారి శాఖల వసూళ్ళు జిల్లాశాఖా గీత మహాసభలు జరుపుట మొదలగు విషయాలపై చర్చలు జరుగును

మద్యనిషేధంలో 2 లక్షల నష్టం

ఒక స్త్రీ మృతి, పదిమందికి గాయాలు

జబల్పూరు, మార్చి 20

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలో నర్సింగపూర్ జిల్లాకు చెందిన సామ్నాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి 140 గృహాలు దగ్ధం కాగా ఒక స్త్రీ మరణించింది. మరో పదిమంది గాయపడ్డారు.

అస్తిపట్టం 2 లక్షలు ఉండవచ్చునని కాచించబడుతున్నది. తక్షణ సహాయానికై వెయ్యి రూపాయలు మంజూరు అయ్యాయి.

కేంద్రన్యాయమంత్రిత్వ శాఖ కృషి

1958-59 వ సంవత్సరపు వార్షికనివేదిక

న్యూఢిల్లీ, మార్చి 19

సుప్రీంకోర్టు విచారణకు వెళ్ళిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రమేయం గల సివిలు, క్రిమినల్ కేసుల నిర్వహణకు సెంట్రల్ ఏజెన్సీ శాఖను నెలకొల్పడంవల్ల సమన్వయం, పొదుపు ప్రాధాన్యం బాగా ఇనుమడించాయని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ 1958-59 వ సంవత్సరపు వార్షిక నివేదికలో వెల్లడించబడింది.

దావాల ఖర్చులను భారత ప్రభుత్వమూ, ఆ దావాలలో ప్రమేయము వున్న రాష్ట్ర ప్రభుత్వాలూ, ఉమ్మడిగా భరించేవిధంగా పశ్చిమబెంగాల్, అస్సాం, ఉత్తరప్రదేశ్, కేరళ, రాష్ట్ర ప్రభుత్వాలూ, కొంతవరకూ మధ్య ప్రదేశ్ ప్రభుత్వము తప్ప మిగతా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాల్గొంటున్నాయని కూడా యీ నివేదికలో పేర్కొన్నారు.

ఈ నివేదికలో యింకా యీ క్రింది విషయాలున్నాయి:-

"న్యాయసంబంధమైన విషయాలు, ఆస్తుల బదలాయింపుల పత్రాలు, దావాలు, కేంద్రబిల్లులు, ఆర్డినెన్సులు, నిబంధనలరచన, అవిచట్టంగారూపొందిన అమలు జరిగేవరకూగల వివిధదశలకు సంబంధించిన విషయాలలో ఇతరమంత్రిత్వ శాఖలకూ, ప్రభుత్వ శాఖలకూ సలహాలివ్వడం న్యాయ మంత్రిత్వశాఖ ప్రధాన బాధ్యత. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ, ముఖ్యంగా భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటినుంచీ కేంద్రన్యాయ మంత్రిత్వశాఖపని ఒత్తిడి ఎక్కువైంది. ఈ కారణంగా యీ మంత్రిత్వశాఖను రెండు విభాగాలుగా పునర్వ్యవస్థీకరించారు. ఒకటి న్యాయవ్యవహారాలశాఖ రెండవది చట్టనిర్మాణ శాఖ.

న్యాయవ్యవహారాలశాఖ

న్యాయ వ్యవహారాల శాఖ, సలహాలు, పత్రాలతయారీలేగాక ప్రభుత్వ దావాల నిర్వహణపర్యవేక్షణనూ, ఎన్నికల కమిషను, ఇన్‌కంటాక్సు అప్పీలేటు ట్రిబ్యునల్‌లకు సంబంధించిన వ్యవహారాలనూ నిర్వహిస్తుంది. ఈ శాఖ తిరిగి ఐదు శాఖలుగా విభజించబడింది. అవి:- న్యాయ స్థానాలకు సంబంధించినవిషయాలశాఖ; దావాల శాఖ; సలహాల శాఖ, సెంట్రల్ ఏజెన్సీ శాఖ, ఎన్నికల వ్యవహారాల శాఖ.

బొంబాయిలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు న్యాయ విషయమైన సలహా లివ్వడానికి అదనపు న్యాయ సలహాదారు ఆధ్వర్యం క్రింద 1957నవంబరులో అక్కడ నెలకొల్పిన ప్రత్యేక సలహా శాఖను కిందటేడు విస్తృతం చేశారు. ఇప్పుడు ఒక సంయుక్త కార్యదర్శి, న్యాయ సలహాదారు ఆ శాఖను నిర్వహిస్తున్నారు. రాబడి పన్నుశాఖ సొలిసిటరు నిర్వహించేపనినికూడా యిప్పుడు యీ శాఖవారు చూస్తున్నారు. బొంబాయి రాష్ట్రంలోని రాబడి పన్నుశాఖ దావాలు, సలహా విషయాలనుకూడా యీ శాఖే నిర్వహిస్తున్నది.

1957 నవంబరులో నెలకొల్పిన దావాలశాఖ ఢిల్లీలోని ప్రభుత్వ న్యాయవాది, కేంద్రప్రభుత్వపు వివిధ శాఖలమధ్య అనుసంధాన కార్యాలయంగా పనిచేస్తూనే వున్నది న్యాయ స్థానాలశాఖ ప్రభుత్వ న్యాయశాఖ ఉద్యోగులైన అటార్నీ జనరలు, సొలిసిటరు జనరలు, అడిషనల్ సొలిసిటరు జనరలు, గవర్నమెంటు ప్లీడర్లు నియామక వ్యవహారాలతోబాటు వీరివారికి ఉచిత న్యాయసలహాలు కల్పించే పనిని కూడా నిర్వహిస్తున్నది.

ఎన్నికల విభాగం ఎన్నికలకు సంబంధించినవ్యవహారాలనూ, 1950-51వ సంవత్సరాల ప్రజాప్రాతినిధ్య చట్టాల నిర్వహణ, ఆచట్టాల నిబంధనల అమలు, నియోజకవర్గాల పునర్విభజన వ్యవహారాలను చూస్తున్నది. ఇన్‌కంటాక్సు అప్పీలేటు ట్రిబ్యునల్ పాలక సంబంధమైన పనిని కూడా యీశాఖ నిర్వహిస్తున్నది ఈ ట్రిబ్యునల్ అజ్మాయిషీ అధికారాలు జమ్ము, కాశ్మీరులతోసహా యావత్ భారతదేశానికి వర్తిస్తాయి.

చట్టనిర్మాణశాఖ

ఎప్పటి మాదిరిగానే యీ శాఖ 1958వ సంవత్సరంలోకూడా బిల్లుల రచనా కృషిని కొనసాగించింది. వర్తకం, వాణిజ్య సరుకుల గుర్తింపు చిహ్నాలబిల్లు, మర్చెంటు షిప్పింగు బిల్లు యీ సంవత్సరం రచించబడిన బిల్లులలో ముఖ్యమైనవి. మొదటిబిల్లు క్లిష్టమైన సాంకేతిక విషయాలతో కూడివున్నది. రెండవది 46 క్లాజులు, షెడ్యూలుతో కూడిన పెద్దబిల్లు.

ఈశాఖ రచించిన బిల్లులలో 59బిల్లులను పార్లమెంటు యీ సంవత్సరం ఆమోదించింది. ఏడు ఆర్డినెన్సులూ, రెండు రిగ్యులేషన్సుకూడా యీసంవత్సరం అమలు జరిపారు.

పార్లమెంటు యీ సంవత్సరం ఆమోదించిన ముఖ్యమైన బిల్లులలో ఈక్రిందివివున్నాయి: బహుమతులపై పన్నుచట్టం, నేరస్తుల సంస్కరణ చట్టం, ప్రాచీనస్మారకచిహ్నాలు, పురావస్తువులు, నిషేధాలచట్టం, వర్కింగు జర్నలిస్టుల (వేతనాల రేట్లనిర్ణాయక) చట్టం. కేంద్ర అమ్మకం పన్ను (సవరణ) చట్టం, మరణ సుంకాల [సవరణ] చట్టం, వర్తక వాణిజ్య సరుకులగుర్తింపుచిహ్నాలచట్టం, మర్చెంటు షిప్పింగ్ చట్టం. ఢిల్లీ అద్దె కంట్రోలు చట్టం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ సంవత్సరం ఆమోదించిన అమలు పరిచిన ఆర్డినెన్సులు, రిగ్యులేషన్ల సంగ్రహ సమీక్షలను, [illegible]

కేంద్ర ప్రభుత్వ చట్టాలన్నీ విషయాలవారీగా ఒకవరుసలో ఏర్పరచి భారత శాసనాలు అన్న పేరుతో ప్రచురించడానికి ప్రచురణల శాఖ, చట్టనిర్మాణశాఖ మూడు సంవత్సరాలుగా కృషిచేస్తున్నాయి. ఇది 8 సంపుటాలలో వెలువడుతుంది. ఒక్కొక్క సంపుటిలో 1,000 పుటలువుంటాయి మొదటి ఏడు సంపుటాలు ప్రచురించబడ్డాయి. ఎనిమిదవ సంపుటం తయారీలో వున్నది- ఈ ఎనిమిది సంపుటాలకూఒకసమగ్రమైనవిషయ సూచికను యీ సంవత్సరంలో తయారు చేయాలని తలపెట్టబడింది-

1926లో ప్రచురణఅయిన 'సాధారణ చట్ట నిబంధనలు, ఉత్తర్వులు' అన్న సంపుటిని సవరించడానికి కృషి ప్రారంభమైంది

లా కమిషన్

సమీక్షా కాలంలో లా కమిషన్ న్యాయ నిర్వహణ సంస్కరణలపై తమ నివేదికను సమర్పించారు. చట్ట సంబంధమైన న్యాయశాస్త్ర సవరణకు సంబంధించినంత వరకూ లా కమిషన్ ఆరు నివేదికలు సమర్పించింది- అవి ఇవి: సరుకుల భారతీయ అమ్మకాల చట్టం, 1930 కమిషన్ ఎనిమిదవ నివేదిక, స్పెసిఫిక్ రిలీఫ్ చట్టం 1877 తొమ్మిదవ నివేదిక భూమి సేకరణ, స్వాధీనచట్టం కమిషన్ పదవ నివేదిక నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్సు చట్టం

దివాన్ దేవిడివద్ద గొప్ప వేలం

మార్చి 22 ఆదివారం ఉ॥ 10-0 గంటలకు.

రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాట్టర్లు, తలుపులు, కిటికీలు, జింక్ షీట్లు, ఇనుప దూలములు, గర్డర్లు, యాంగిల్ ఐరన్‌లకు ఫిట్ చేయబడిన ప్లేట్లు మరియు నిర్మాణములకు పనికివచ్చు సామగ్రి, ఫర్నిచర్, క్లాకరి, డ్యూరీలు, పంఖాలు, సైకిళ్ళు, మోటారు భాగములు మరియు గృహాలంకరణ వస్తువులు.

జె. మూసా అండ్ సన్సు

ఆక్షనీర్స్; ఫోన్: 5111.

ఆంధ్రప్రదేశ్ జైళ్ళ డిపార్టుమెంట్సు

ఆంధ్ర ప్రస్తుత [illegible] దేశకు పెంచారిపబడిన జైళ్ళకు 1-5-1959 మొదలు 31-8-1960 [illegible] నికిలేదని నిర్ణయములు, యితర చిల్లరసరుకులు సప్లయిచేయుటకు సీలు [illegible] పరిపాలన మధ్య సదరుజైళ్ళకు యెదురుగా వ్రాయబడిన తేదీలలోగా [illegible] వివరించారు.

క్రమ సంఖ్య నెం.	జైలు పేరు.	టెండరు అంగీకరించుటకు ఆఖరితేదీ
(1)	(2)	(3)
1.	సెంట్రల్ జైలు, విశాఖపట్నం	3-4-1959
2.	,, ,, రాజమండ్రి	4-4-1959
3.	స్పెషల్ సబ్‌జైలు, నెల్లూరు	6-4-1959
4.	సెంట్రల్ జైలు, హైదరాబాదు	
5.	జిల్లాజైలు, సికిందరాబాదు	
6.	కుట్టివెల్లోడి చిల్డ్రెన్స్ హోమ్, ముషీరాబాదు హోమ్ (హైదరాబాదు)	8-4-1959
7.	అగ్జిలరీహోమ్ ముషీరాబాదు, (హైదరాబాదు)	
8.	సెంట్రల్ జైలు, వరంగల్లు	11-4-1959
9.	జిల్లాజైలు, సంగారెడ్డి	13-4-1959
10	,, ,, మహబూబ్‌నగర్	14-4-1959
11.	,, ,, కరీంనగర్	15-4-1959
12.	,, ,, నిజామాబాదు	16-4-1959
13.	,, ,, నల్లగొండ	18-4-1959

(2) సెంట్రల్ జైలు, హైదరాబాదు, జిల్లాజైలు, సికిందరాబాదు, కుట్టివెల్లోడి చిల్డ్రెన్స్‌హోమ్, ముషీరాబాదు, అగ్జిలరీహోమ్, ముషీరాబాదు లకు సరుకులు సప్లయిచేయుటకు హైదరాబాదు సెంట్రల్ జైలు సూపరింటెండెంటు కామన్ టెండర్లు (Common Tenders) అంగీకరించెదరు.

(3) పూర్తి వివరములు సదరుజైలు సూపరింటెండెంట్లకు వ్రాసి సూచపొందవలెను.

యస్. యమ్. హసన్

ఆంధ్రప్రదేశ్ జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరల్, హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

పి. డబ్ల్యు. డి. కి చెందిన రిజిస్టర్డు కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థల వద్దనుండి దిగువ పేర్కొన్న పనికై సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

క్ర. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం సుమారు	కంట్రాక్టు వద్ధతి	టెలాన్రూపంలో చెల్లించవలసిన బయానాధనం	పని పూర్తి చేయు కాలపరిమితి
1.	సికిందరాబాదులో కవాడిగూడలో ఉద్యోగుల ప్రభుత్వ భీమావైద్యశాఖ క్రింద ఔషధశాఖ నిర్మించుటకు.	రు. 1,03,2[illegible]	[illegible] వర్క్	రు 2,580	6 నెలలు

1. 16-4-59 తేదీ సా॥ 3-30 గంటలవరకు టెండర్లు స్వీకరించబడును.
2. 16-4-59 సా॥ 4 గంటలకు దిగువ సంతకంచేసిన అధికారిచే టెండర్లు తెరువబడును.
3. 1-4-59 నుండి 11-4-59 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో, పనిచేయు వేళలలో చలానాద్వారా రు. 10 = 20 న. పై. లు చెల్లించి రేట్లు షెడ్యూలు, స్పెసిఫికేషన్లతోసహా టెండరు ఫారములు పొందవచ్చును.
4. అగ్రిమెంటు తేదియే మార్కవుట్ తేదీగా పరిగణించి, అగ్రిమెంటు సంతకంచేసిన తేదినుండి 8 నెలలలోగా పని యావత్తు పూర్తిచేయవలెను.
5. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగల కంట్రాక్టర్లుమాత్రమే యీ పనికి టెండరువేయదగినవారు.
6. ఈ పని ఎం. డి. ఎస్. ఎస్. అనుసరించి జరుగవలెను.

సం. కె. రామస్వామి,

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి, హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు.

"పెళ్ళినాటి ప్రమాణాల"కు రాష్ట్రపతి రజత పతకం

"మాంగల్యబలం" చిత్రానికి యోగ్యతాపత్రం

న్యూఢిల్లీ, మార్చి 20

1958 సంవత్సరానికి చలన చిత్రాలకు జాతీయ బహుమతులు నిన్న ప్రకటింపబడ్డాయి- ఉత్తమ కథా చిత్రం బహుమతి బెంగాలీ ఫిలిం "సాగర సంగమే"కు లభించింది- దీని నిర్మాతకు రు- 20 వేలు, దర్శకునికి రు- 5 వేలు నగదు బహుమతి ఇస్తారు. ఉత్తమ సూచనాచిత్రం [డాక్యుమెంటరీ] బహుమతి "రాధా కృష్ణ"కు లభించింది దీని నిర్మాతకు రు-4 వేలు, దర్శకునికి రు- వెయ్యి ఇస్తారు.

కథా చిత్రాలలో ద్వితీయ బహుమతి బెంగాలీ చిత్రం "జల్సాఘర్"కు డాక్యుమెంటరీల్లో ద్వితీయ బహుమతి "ది స్టోరీ ఆఫ్ డా॥ కార్వే"కు దొరికాయి. వీటి నిర్మాతలు, దర్శకులకు వరుసగా రు- 10 వేలు, రు- 2 వేలు, రు- 2500, రు- 5 వందలు నగదు బహుమతులందజేస్తారు ఈ చిత్రాలకు అఖిలభారత యోగ్యతా పత్రాలు అందజేయ బడుతాయి. కథా చిత్రాలలో మూడోబహుమతి కన్నడచిత్రం "స్కూలుమాస్టర్"కు డాక్యుమెంటరీల్లో "ది కాల్ ఆఫ్ మౌంటెన్స్"కు లభించాయి.

ప్రధాని స్వర్ణపతకం పొందదగిన బాలలచిత్రం ఏదీరాలేదని నిర్ణయించబడింది.

రాష్ట్రపతి రజతపతకాలు పొందిన ఇతర భారతీయ భాషాచిత్రాలు ఇవి.

పెళ్ళినాటి ప్రమాణాలు (తెలుగు). స్కూలుమాస్టర్ [కన్నడ], సాగర్ సంగమె [బెంగాలీ]. మధుమతి [హిందీ], రోంగా పోలీసు [అస్సామీస్].

యోగ్యతా పత్రాలు పొందిన చిత్రాలు ఇవి:

మాంగల్యబలం [తెలుగు] లాఖ్ వంతి, కారిగర్ [హిందీ] భక్తి జాపూ [మరాఠీ], జల్సాఘర్, డాక్టర్ రాయ్ [బెంగాలి], తంగపడుమై, అన్నాయైనై [తమిళం], నైర్ పిడిచా పులివాల్, రండిదంగాడి [మళయాళం].

ఏప్రిల్ ఆఖరు వారంలో [illegible] నోత్సవం జరుగు[illegible]

సాలుసరి జనాభాసర్వే

అభివృద్ధి ప్రణాళికలకు, అవసర సమాచార సేకరణకు

న్యూఢిల్లీ, మార్చి 19

భారతదేశంలోని జనాభా పెరుగుదలనూ, వలస వచ్చిన వారి సంఖ్యనూ నిర్ణయించడానికి ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలల మధ్య నమూనా జనాభా లెక్కింపు సర్వేను జరపడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం జనాభాలో నూటికి ఒక వంతుకు మాత్రం జరుపబడే ఈ సర్వే నగర, గ్రామ ప్రాంతాలలోనూ, పారిశ్రామిక ప్రాంతాలలోనూ తదితర ప్రాంతాలలోను నిర్వహిస్తారు. రాష్ట్ర గణాంక వ్యవహారాల కేంద్రాల వారు జాతీయ నమూనా సర్వే కేంద్రంతో సంప్రదించి ఈ సమాచారాన్ని సేకరిస్తారు.

ప్రణాళికా రచనా సంఘం అభివృద్ధి పథకాలను రూపొందించడానికి జనాభా పెరుగుదల, వలస వచ్చిన వారి సంఖ్యల యొక్క సాలుసరి అంచనాలు లభించగలవు.

ఈ లోగా "జనాభా సమాచారం" అన్న ఒక పత్రికను ప్రచురించడానికి జనాభా లెక్కల కమిషనరు కార్యాలయం సన్నాహాలు చేస్తున్నది. భారత దేశంలోని జనాభా విషయాలలో ప్రత్యక్షపరోక్షసంబంధాలను వివరించే వ్యాసాలు, ఇతర పత్రికలలోని ఇందుకు సంబంధించిన వ్యాసాలలో కొన్నింటి పునర్ముద్రణ ఈ పత్రికలో వుంటాయి.

ఒరిస్సాలో ప్రతిపక్ష సభ్యులవాకౌట్

భువనేశ్వర్, మార్చి 19

రూర్కెలాకు చెందిన ఒక వ్యక్తి మార్చి16 నుండి అసెంబ్లీ ఎదుట నిరాహారదీక్ష పూనినవిషయమై ప్రతిపక్షం తెచ్చిన వాయిదాతీర్మానాన్ని స్పీకర్ నిరాకరించడంతో నేడు ఒరిస్సా శాసనసభలోని ప్రతిపక్ష సభ్యులంతా వాకౌట్ జరిపారు

పదకొండవ నివేదిక "భారత దేశ రాజధానిపన్ను చట్టం కమిషన్ పన్నెండవ నివేదిక, 1922, ఇండియన్ కంట్రాక్టుచట్టం 1872 కమిషన్ పద మూడవ నివేదిక పునర్నిర్మాణం[illegible] లా కమిషన్ ప్రధానంగా చట్టం సంబంధమైన న్యాయశాస్త్ర సవరణ చేయవల్సివుంది. భారతదేశంలోని క్రైస్తవులు వివాహాలు, విడాకులకు సంబంధించిన న్యాయ శాస్త్రాన్ని సవరించడానికి ఉపక్రమించింది. దివాళా, ధర్మసంస్థలు, ధర్మకర్తలకు సంబంధించిన శాసనాల సవరణను కమిషన్ త్వరలో ప్రారంభించగలదు.

రేడియో

హైదరాబాద్-ఎ

ఆదివారం, మార్చి 22

406.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (క). 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తెలుగు వార్తలు, 7-15 అమరవాణి సంస్కృతకార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 7-30 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్ల వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 వైణ సత్యనారాయణ, సితార్ 8-45 పిల్లలకు కొత్త హిందీ గీతాలు 9-00 పిల్లల కార్యక్రమము (హిందీ)9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రి జగత్ [క], 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము ప్రశ్నావళి, మీరుకోరినపాటలు, ఇష్టాగోష్ఠి, మంగళం 1-30 పూవనా ఛటోపాధ్యాయ: గీత్, భజన్ 1-50 తెలుగు వార్తలు, 2-00 వైణ సత్యనారాయణ: సితార్ 2-15 ఉర్దూ వార్తలు, 2-20 బాల విశారదం పిల్లల కార్యక్రమము, రారండోయ్, బల్లిశకునం నాటిక, మామయ్య శాస్త్రి మజిలీ, బాల వేదిక, "ఇదిచదివారా?" పుస్తకసమీక్ష, పుట్టిన రోజులు, ఉత్తరాలు, పాటనేర్చుకోండి, ఏదీవిందాం 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగర వాణి" 7-00 తెలుగు వార్తలు, 7-15 కన్నడ మున కార్యక్రమము 7-30 "వార్తా ప్రదర్శిని" (విజయవాడ నుండి రిలే) 7-40 చిత్రసీమ[క], 8-00 కె. అనంత రామరావు: వయొలిన్ 8-30 ఢిల్లీ నుండి రిలే 8-50 వైణ సత్యనారాయణ సితార్ 9-00 ఆంగ్ల వార్తలు, 9-15 ఉర్దూ వార్తలు, 9-30 ఎమ్. వి-సంపత్ కుమార్: గీత్, భజన్ 9-50 సుగమ్‌సంగీత్ [ఎ-క], 10-00 భక్తిరంజని(విజయవాడ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 8-30 హైదరాబాదు ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 [తరువాయి] 9-00 కె. అనంతరామరావు: వయొలిన్ 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతము [క], 2-20 హైదరాబాద్ ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, అడవిమల్లెలు: కొండ జాతుల సంక్షేమము, భారతీయ పంచాంగ వర్షము ప్రసంగము, పిడపర్తి కృష్ణమూర్తి. ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 కె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం కృషీవలుని లేఖలు 7-30 హైదరాబాదు ఎ వలె, 9-15 వేణువు: నిలయవిద్వాంసుడు 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత సమయము ప్రసార విశేషాలు 6-35 వాద్య సంగీతము 6-40 భక్తిరంజని సూర్యస్తోత్రము, భజగోవిందం, స్వాతితిరునాళ్ భజన్ 7-00 కె-వా, 7-15 అమరవాణి సంస్కృతకార్యక్రమము, సామవేద ప్రవచనం: రేవాశంకర్ జేచార్ భాయ్ ద్వివేది [ఎ-క], [మహాభారతముతుండి] కావ్యపఠనము 7-30 బాలమురళీకృష్ణ మేళరాగ కీర్తనలు: 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్ల వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమము, పావల్లారా పాట, అన్నయ్య పరీక్షలు, నాటిక: కబుర్లపోగు, చిలుక పలుకులు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే] 1-30 బడేగులామ్ అలీఖాన్ [క], 1-50 తెలుగు వార్తలు, 2-00 ఆకాశవాణి రికార్డులు 3-00 తిరుచ్చివలె 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥6-00 స్థానికప్రకటనలు: 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 "వార్తాప్రదర్శిని" 7-40 లలిత సంగీతము: కె- ఎస్. వీరరాఘవన్ 8-00 టి. విశ్వనాథన్: వేణువు (ఎ-క), ఎమ్-ఎస్- గోపాలకృష్ణన్ వయొలిన్ టి- రంగనాథన్: మృదంగం 8-30 [ఢిల్లీ నుండి రిలే] 8-45 డి-కె- పట్టమ్మాళ్ [క]. 9-00 ఆంగ్ల వార్తలు, 9-15 లలితసంగీతం: కె- ఎస్- వీరరాఘవన్ [illegible] దేశపు జానపద గీతాలు సమర్పణ: [illegible] 9-50 ఉభయకుశలోపరి- [illegible] రాలకు జవాబులు 10 00 భక్తిరంజని ముత్తేవి సుందరరామదాసు కీర్తనలు: చిలకలపూడి వెంకటేశ్వరశర్మ. దేవీస్తుతి: ములుకుట్ల సదాశివశాస్త్రి, వి- రమణ కుమారి, వి- లక్ష్మి, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

వరంగల్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

వరంగల్, మార్చి 20

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. యతిరాజారావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. దీనికి ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. రామచంద్రారెడ్డి హాజరయినారు.

శ్రీయుతులు, యస్. రామాచారి దేవరకొండ చంద్రమౌళి ప్రభృతులు సమావేశానికి హాజరుకాలేదని తెలుస్తున్నది.

ప్రత్యేకాహ్వానితులుగా డా॥ టి- యస్. మూర్తి గుడిమిళ్ళ రాజలింగం, జి- మన్ మోహనరెడ్డి. ఆరెల్లి బుచ్చయ్య, బి- రంగనాయకులు హాజరయినారు.

కొందరు కాంగ్రెసువారు డెమొక్రాటిక్ పార్టీగా రూపొందిన తర్వాత జిల్లా పరిస్థితుల మార్పును పరిశీలించి తగు కార్యనిర్వహణ చేయాలనే నిశ్చయానికి వచ్చారు.

అతి త్వరలో జరుగనున్న పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీగా పోటీ చేయాలని తీర్మానించారు-

వరంగల్ మున్సిపల్ కాంగ్రెసు పార్టీలో వచ్చిన కలతలను సమీక్షించి ఒక నిర్ణయానికి వచ్చినటుల తెలుస్తున్నది.

జిల్లా డెమోక్రాటిక్ పార్టి సభ

వచ్చేనెల 6వ తేదిన జిల్లా డెమోక్రాటిక్ పార్టీ మహాసభల్ని పెద్దఎత్తున జరుపాలని స్థానికపార్టీ కార్యకర్తలు నిర్ణయించారు.

ఈమహాసభల్లో గొల్తులచ్చన్న, చెన్నారెడ్డి, బొమ్మకంటి, హయగ్రీవాచారి, గోళా రామలింగం, బేతికేశవరెడ్డి, ఓబులరెడ్డి మొదలగువారు ఉపన్యసిస్తారు.

పరకాల పురపాలక సంఘం

పరకాల పురపాలక సంఘాన్ని తాము ఎందుకు స్వాధీనం చేసుకోరాదో తెలుపుమని కోరుతూ ప్రభుత్వం ఒకఆజ్ఞాపత్రాన్ని పరకాల పురపాలక సంఘాధ్యక్షునికి అందజేసింది.

ఇందులో సరియైన కారణాలు ఏవీ [illegible] కమిషనర్ [illegible] ఆధ్యక్షుడు శ్రీ నల్లపు విశ్వనాథం [illegible] అందజేసి [illegible]

శుభకార్యాధరలు

మెసర్స్ కల్పసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు
ఫోన్ 4412.

హైదరాబాదు, మార్చి 20

(వి॥ శేర్లు. వల్లా ఒక్కంటికి

పొడ్డుబియ్యం	54-8-0 55-8-0
సెంబర్లు కొ॥	58-0-0 58-[illegible]-0
సాంబర్లు పా॥	70-0-0 72-0-0
కొత్తసాంబార్లు	62-0-0 65-0-0
మూకలు	32-8-0 45-0-0
వరంగల్ సాం॥ పా॥	73-0-0 77-0-0
కందులుపెద్దవి కొ॥	64-0-0 71-4-0
కందులుచిన్నవి కొ॥	60-0-0 63-0-0
మినుములు	58-0-0 60-7-0
సెనగలుకొ॥	68-0-0 69-0-0
తెల్లం	55-0-0 62-4-0
పెసర్లు కొ॥	57-0-0
తెల్లజొన్నలు	39-0-0 41-8-0
పచ్చజొన్నలు	38-0-0
మిరపకాయలు	141-0-0 200-0-0
పసుపు	65-0-0 69-0-0
వుల్లిగడ్డ కొ॥	13-0-0 17-0-0
చింతపండు కొ॥	95-0-0 130-0-0
పా॥	71-0-0 89-0-0
పల్లి పులువలు	84-0-0 86-8-0
తెల్లనువ్వులు	85-0-0 105-0-0
పెద్దకందిపప్పు	84-0-0 94-0-0
చిన్న కందిపప్పు	75-0-0 82-0-0
సెనగపప్పు	80-0-0 82-0-0
పెసరపప్పు	80-0-0 85-0-0
మినపప్పు	75-0-0 78-0-0
ఆముదాలు	61-5-0 62-5-0
యెర్రనువ్వులు	88-0-0
12 శేర్ల	
అల్లం	10-0-0 12-0-0
యెల్లిగడ్డ	4-8-0 7-0-0
పల్కునూనె	17-6-0
ఆలుగడ్డలు	8-0-0 8-8-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుటలో వచ్చును

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, మార్చి 20

బంగారం	118-12-0
ఆర్నోక్ పీపులు	119-4-0
సవరసు	75-0-0
వెండి 100తు.	201-0-0
చిల్లర తు॥	2-0-6



జెరుసెడ్‌పూర్‌లోని జాతీయ లోహ శాస్త్ర పరిశోధనాలయంలో రూపొందించబడిన ఒక "ఎల్ డి కన్వర్టర్"ను చిత్రంలో చూడవచ్చును-నాసిరకం దుక్కు-ఇనుము నుంచి ఉక్కును తయారు చేయడానికి యీ పరిశోధనాలయంలో ఒక సరికొత్త పద్ధతి కనిపెట్టారు- రూర్కెలా ఉక్కు-యంత్రాగారంలో యీ పద్ధతిని అనుసరించే ఉక్కు తయారు చేస్తారు-

అందమైన 9 వ సంయుక్త వాగము

శివాజీ ప్రొడక్షన్స్

* అమర్‌దీప్ *

తారాగణం: దేవానంద్, వైజయంతిమాల, పద్మిని, ప్రాణ్, రాగిణి, బిషన్‌గుప్త, ముక్రి, డేవిడ్, శివరాజ్, జానీవాకర్.

దర్శకత్వం: టి ప్రకాశరావు. సంగీతం: సి. రామచంద్ర.

ఒకే పర్యాయము:

జమ్‌ఖుడ్ మహల్ & అజంతా

హైదరాబాద్. సికింద్రాబాద్,

ఆటలు: 3-0, 6-15, 9-30 గం॥ ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) జగత్ పిక్చర్స్ విడుదల.

3 వ వారము

అన్నపూర్ణా పారి

మాంగల్య బలం

రాహత్ మహల్ - ముషీరాబాద్,

నేడు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥

మరియు రమేష్ - నిజామాబాద్. జైహింద్-సూర్యాపేట

(Trupix) (సంయుక్త రిలీజ్)

నేటి రాత్రి నేటి రాత్రి

పారిజాతా పిక్చర్స్

"ఫిర్ సుభా హోగి"

తా॥ రాజ్ కపూర్, మాలాసిన్హా

ప్రభాత్ - హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

శ్రీ సినీ కార్పొరేషన్.

సోషియో ఆకర్షణీయ చిత్రము

నేడు 2-30 నుండి గొప్ప ప్రారంభము.

ఆకర్షణీయ నృత్యములు గల అద్భుత చిత్రము.

నేషనల్ ప్రొడక్షన్సు

"అంతా పెద్దలే"

(తెలుగు)

నటవర్గము: శివాజీగణేశన్, లలిత, తంగవేలు, (కమలాలక్ష్మణ్ నృత్యములు) వీరప్ప, రామస్వామి, ఎమ్. ఎన్. రాజన్, సరోజ.

దర్శకత్వం: టి. రఘునాథ్.

కమల్ & అలంకార్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం

త్వరలో: అశోక్ - నిజామాబాద్.

(Nima) పూర్ణా విడుదల.

6 వ సంయుక్త వారము

ప్రతివారు పొగడుచున్న అత్యుత్తమ [illegible] ఇంపైన సంగీతము అద్భుత ఘట్టములు శనివారము

విక్రమ ప్రొడక్షన్సు వారి

"రాజా ఘులయ సింహా"

నిర్మాత దర్శకుడు: బి. యస్. రంగా.

దీపక్ మహల్ ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

మరియు రామా టాకీస్ - వరంగల్.

(Nima) నవయుగ రిలీజ్.

6 వ సంయుక్త వారము.

అద్భుత దృశ్యములు, ఆకర్షణీయ నృత్యములతో

శ్రీ భక్తి విశ్వాసముల చాటిన మహత్తర పౌరాణిక గాథ.

సుజనా పిక్చర్స్ వారి

సతీ తులసి

(తెలుగు)

తా॥ గుమ్మడి, యస్. వరలక్ష్మి, కృష్ణకుమారి, అమర్‌నాథ్, కుటుంబరావు.

దర్శకత్వం: మధుసూదన రావు.

సాగర్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-0, 6-15, 9-30 గం॥

మార్కండేయ - వరంగల్.

Trupix. చమ్రియా విడుదల.

నేటి రాత్రి

విఠల్ ప్రొడక్షన్సు వద్దంటే పెళ్లి

(తెలుగు)

తా॥ జూనియర్ శ్రీరంజని, కృష్ణమూర్తి, గిరిజ, అమర్‌నాథ్, సి. ఎస్. ఆర్., చలం, రమణారెడ్డి, పేకేటి, రాజనాల.

గోపీకృష్ణ మరియు ఇ. వి. సరోజ ఇంపైన నృత్యములు.

దర్శకత్వం: విఠలాచార్య.

చిత్రా టాకీస్ - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥

(Nima) (పూర్ణా విడుదల)

నాల్గు జిల్లాల నుండి ధాన్య సేకరణ కూడదని అభ్యర్థన

కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ కోరిందని లోకసభలో డిప్యూటీ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 20

శ్రీ కాకుళం, చిత్తూరు, వరంగల్, నిజామాబాద్ జిల్లాలలో వరిపంటలో మిగులుఎక్కువగా ఉండదు కాబట్టి యీనాల్గు జిల్లాలలో ధాన్య సేకరణ జరుపవలదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు యీవేళ లోకసభలో శ్రీ రామిరెడ్డి, శ్రీ ఇ. మధుసూదన రావులు వేసిన ప్రశ్నకు డిప్యూటీ ఆహారమంత్రి ఎ. ఎం థామస్ జవాబిచ్చారు.

ఆంధ్ర ప్రభుత్వం కోరిన నాలుగు జిల్లాలలో సాధ్యమయినంతవరకు కేంద్రం ధాన్యసేకరణకు పూనుకోదనీ ఆ జిల్లాల వ్యాపారస్తులు మిల్లర్లూ తామే స్వయంగా అమ్మజూపినప్పుడు మాత్రం స్వీకరిస్తుందనీ కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి జవాబిచ్చినట్లు కూడా శ్రీ థామస్ చెప్పారు.

దీనితో అనేకమంది ఆంధ్ర సభ్యులు సప్లిమెంటరీ ప్రశ్నలు వేశారు ఒకవేళ వ్యాపారస్తులూ మిల్లర్లూ అమ్మజూపినప్పటికీ కేంద్రం ఆ జిల్లాలనుండి ధాన్యం సేకరించడానికి ఏమి హక్కు ఉందని వారు ప్రశ్నించారు.

అప్పుడు స్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్ కలిపించుకొని [తాను చిత్తూరు నుండి ఎన్నికైన సభ్యుడయి ఉండి అధ్యక్ష పీఠంలో ఉన్నందున] చిత్తూరు సభ్యుడు ప్రశ్నించే అవకాశం లేదనీ అయినా తాను ప్రాంతపు జిల్లాలుగా ఉన్న జిల్లాలనుండి వ్యాపారస్తులు అమ్మజూపినప్పటికీ కేంద్రం కొనడం మంచిదికాదని తాను అభిప్రాయపడుతున్నానని అన్నారు.

.....

శ్రీశైలం జలవిద్యుత్పథకం

[మొదటిపేజీ తరువాయి]

వ్యవసాయానికై విద్యుచ్ఛక్తి సప్లయి చేసే అవకాశాలు ఇప్పుడు 60వరకు ఉన్నాయనీ వీటిసంఖ్య యీ సంవత్సరాంతానికి 2.0 కాగలదనీ మంత్రి చెప్పారు.

బడ్జెటులో మూడోవంతు గ్రామీణ విద్యుత్పథకాలకై ఖర్చు అవుతున్నదంటూ శ్రీ జె. వి. యీయేడాది ఆంధ్రకు 150, తెలంగాణకు 56 లక్షలు వచ్చేయేడు వరసన 100.70 లక్షలు యందుకు కేటాయించబడ్డాయన్నారు.

తలసరి విద్యుత్తు వాడకం

రాష్ట్రంలో ఆంధ్రప్రాంతమందు తలసరి విద్యుత్తు వాడకం 1958 లో 5 ఉండగా 57 అంశానికి 7.8,58 అంశానికి 11.5 యూనిట్లయిందనీ ప్రస్తుత సంవత్సరాంతానికి 14.8 రెండో ప్రణాళికాంతానికి 20 యూనిట్లు కాగలదనీ మంత్రిశ్రీ జె.వి. తెలిపారు. అదే తెలంగాణ ప్రాంతంలో ప్రస్తుత సంవత్సరాంతానికి 7 1, రెండో ప్రణాళికాంతానికి 10 యూనిట్లు అవుతుందన్నారు.

ఆదాయం

ఆంధ్ర ప్రాంతంలో విద్యుచ్ఛక్తి పథకాలవల్ల ఆదాయం 1959-60 నాటికి 950 లక్షలు కాగలదనీ అలాగే తెంగాణలో 180 లక్షలుంటుందనీ ఆయన పేర్కొన్నారు.

చర్చావివరాలు

అతరువాత జరిగిన చర్చలో ఆకరం వ్యవసాయం, పరిశ్రమలవంటి ఉత్పత్తి కార్యాలకు సరఫరాచేయాలని చాలామంది సభ్యులు కోరారు. శ్రీ జోల్సాని నరసింగరావు (సో) మైసూరు, మద్రాసులతో పోల్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి విషయములో వెనుకబడి ఉందన్నారు ఇచ్చంపల్లి, శ్రీ శైలం ప్రాజక్టుల్ని అమలు జరిపితే రాష్ట్రాన్ని పారిశ్రామికం చేయవచ్చునన్నారు.

శ్రీ ఎ.చిదంబరరెడ్డి (కాం)రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు నిర్మాణాన్ని వ్యతిరేకించారు.

శ్రీ నాగినేని వెంకయ్య (కాం) గుంటూరు జిల్లా అద్దంకి పథకాన్ని చేపట్టాలన్నారు.

శ్రీ రావినారాయణరెడ్డి (ప్రతిపక్షవాయకుడు) విద్యుచ్ఛక్తిఖర్చు వ్యాపారదృష్టిని విడనాడనంతకాలం రాష్ట్రం పురోగమించదన్నారు.

శ్రీ పేట బాపయ్య (కాం)భూమి పరిమితి ప్రతిపాదనలదృష్ట్యా రైతులు అధికోత్పత్తికి పూనుకొనేటట్లువిరివిగా విద్యుచ్ఛక్తిని సరఫరాచేయాలన్నారు

శ్రీమతి జయలక్ష్మిదేవమ్మ (కాం) శ్రీ శైలం ప్రాజక్టును వెంటనే చేపట్టాలన్నారు.

శ్రీ వీరెట్టి అప్పారావు (డెమో) కేంద్రం పారిశ్రామిక, విద్యుచ్ఛక్తి అభివృద్ధివిషయంలో రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.

చర్చ రేపు కొనసాగుతుంది.

నేటి రాత్రి

పుష్ప పిక్చర్స్ వారి

* దుల్హన్ *

తా॥ నిరూపాయ్, రాజ్‌కుమార్, సంధ్యా, జీవన్, జాగిర్‌దార్, షీలా, మనోరమ, భగవాన్, ఆగ,

దర్శకత్వం: రవి.

సంగీతం: వి. ఎమ్. వ్యాస్,

రాయల్

హైదరాబాద్.

లిబర్టి

హైదరాబాద్.

నేడు 3 ఆటలు:

3-30, 6-30, 9-30 గం॥

విజయ విడుదల.

(Trupix)

ప్రతి ఉద్యోగీ హిందీ నేర్వాలి

(మా.వి)

ఖమ్మం, మార్చి 20

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ ఆగమన సందర్భంగా జిల్లా హిందీ ప్రచారసభ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘ కార్యాలయంలో సమావేశం యేర్పాటు చేయబడినది.

ఖమ్మం కేంద్ర హిందీప్రచారకులు శ్రీ రాఘవేంద్రరావు శాస్త్రిలు స్వాగతం చెప్పారు- పాఠశాల విద్యార్థుల సంఖ్య ఇప్పుడు 60 మందివరకు పెరిగిందని ఆయన అన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ గెల్లా కేశవరావు మాట్లాడుతూ హిందీని జాతీయభాష చేయాలని మన ప్రభుత్వం యేనాడో నిశ్చయించుకొంది, హిందీభాష సర్వజన సాధారణమైన వ్యావహారిక భాషగా రాణిస్తుందనడంలో సందేహంలేదు. అయితే దానిని శాసనబద్ధం చేయడానికి శాస్త్రీయంగా కొందరు పెద్దలు వ్యతిరేకిస్తున్నా అది కాకుండా వుండదని ఇప్పుడు కాకున్నా ఇంకా కొన్ని సంవత్సరాలకైనా ఇంగ్లీషు స్థానే హిందీ రావడం తథ్యమనీ అన్నారు-

శ్రీ హీరాలాల్ మోరియా మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు గానీ, వసతి సౌకర్యాలకు గానీ యిక్కడ యేలాంటి లోటు లేదు- ఖమ్మం జిల్లాలో చాలా సంవత్సరాలుగా హిందీ పాఠశాల నడపబడుతూందనీ మధ్యలో కొన్ని ఆటంకాలు వచ్చినా శ్రీ రాఘవేంద్రరావు వచ్చిన తదుపరి వారి కృషివల్ల పాఠశాల నిర్వహణ తృప్తికరంగా జరుగుతున్నదనీ అన్నారు.

శ్రీశర్మ హిందీభాషావ్యాప్తి దేశములో తప్పనిసరి అనీ ప్రక్కనున్న మైసూర్ ప్రభుత్వంలో ప్రతిఉద్యోగీ తప్పనిసరిగా హిందీ భాషను అభ్యసిస్తూన్నాడనీ ప్రభుత్వం అలాంటి ఉత్తర్వులు జారీచేసిందనీ అలాగే మన వద్ద కూడా అలాంటి ప్రచారావకాశం ప్రభుత్వం త్వరలో కల్పించనున్నదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

శ్రీ వీరవెల్లి పర్సింహారావు ఇంకా వక్తలు కూడా ప్రసంగించారు.

[illegible] పట్టణ హిందీప్రచారక్ తెలి[illegible]

భార్యాహంతకునికి మరణశిక్షవిధింపు

హైదరాబాద్, మార్చి 20

తనభార్య మహ్మదిబేగంను హత్య చేసిన నేరానికి సయీద్ అహ్మద్ అనే వానికి అదనపు సెషన్స్‌జడ్జి శ్రీ నందగిరి వెంకటరావు మరణశిక్షను విధించారు.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం అతడు భార్య శీలాన్ని శంకించి 1958 డిసెంబర్ 25 రాత్రి ఆమెను పొడిచి చంపాడు.

.....

కమ్యూనిస్టులు- అరబ్ జాతీయ వాదుల మధ్య పోరాటం

ప్రారంభ మైనదని కైరో రేడియో ఆరోపణ

కైరో, మార్చి. 20

అరబ్బులపట్ల రష్యాతనవిధానాన్ని కొంత మార్చుకొన్నదనీ కాగా రష్యా మద్దతుతో కమ్యూనిస్టులకు, అరబ్ జాతీయవాదులకు మధ్య పోరాటము ప్రారంభమైందనీ నిన్న కైరో రేడియో ఆరోపించింది.

తమ దేశంలోని అరబ్ కమ్యూనిస్టులు రష్యాకమ్యూనిస్టుపార్టీ ఏజంట్లు అని కూడా పేర్కొనబడింది.

ద్వితీయ వివాహం చేసుకొన్న కేసువిచారణ

సికింద్రాబాద్, మార్చి 20

సికింద్రాబాద్‌నగర మేజిస్ట్రేట్ శ్రీ కిషన్‌రావు కోర్టులో శ్రీ మతి కొప్పినేని సత్యనారాయణమ్మ తన భర్త కొప్పినేని ఆదినారాయణ మూర్తి తదితరులమీద సెక్షన్ 494 ఐ-పి-సి క్రింద పెట్టిన కేసులో చార్జి పూర్వపు వాదన నిండితుల పక్షాన మార్చి 17వ తేదీన జరిగింది. ప్రాసిక్యూషన్ వారి అవాబుకోసం ఈవాటికి కేసు వాయిదా వేయబడింది.

ప్రాసిక్యూషన్ శ్రీ ఆదినారాయణ మూర్తి తన మొదటిభార్య శ్రీ మతి సత్యనారాయణమ్మ జీవించి యుండగానే మళ్ళీపెండ్లి, హిందూ వివాహాల చట్టం జమలులోకి వచ్చిన తర్వాత చేసుకొన్నందున సెక్షన్ 494 క్రింద అతను, రెండవభార్య, అత్త, మామగార్లందరు శిక్షార్హులని వాదించారు.

నిందితుల పక్షాన మొదటి పెళ్ళి కాని రెండవపెళ్ళి కాని జరిగినట్లు రికార్డులోని సాక్ష్యం సరిపోదని ప్రాసిక్యూషన్ వారు హిందూ వివాహానికి కావల్సిన "సప్తపది" "వివాహహోమం" "పాణిగ్రహణం" జరిగినట్లు రుజువులేనందున నిందితులు ఏమీ నేరం చేయలేదని వాదించారు.

ప్రాసిక్యూషన్ తరఫున న్యాయవాదులు శ్రీ జి-వైరశన్‌రావ్ నిందితుల పక్షాన శ్రీయుతులు కొండపల్లి రాఘవేంద్రరావు, కోదూరి నరసింహారావుగారలు హాజరయినారు.

మహిళా కళాశాల

పూర్వ విద్యార్థినులు

ప్రిన్సిపాల్ శ్రీదేవి

విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 21

ఉస్మానియా విశ్వవిద్యాలయ మహిళా కళాశాల [సుల్తాన్ బజార్] ప్రిన్సిపాల్ డా॥ శ్రీదేవి యిలా వ్రాస్తున్నారు:

"కళాశాల పూర్వ విద్యార్థినీ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ముందుగా కళాశాల ఏర్పాటుచేస్తున్న ఒక సమావేశానికి ఆహ్వానాలు పంపడానికి వీలుగా ఉత్తరప్రత్యుత్తరాలలో ఉంటున్న విద్యార్థినులు తమ పెళ్లి [illegible] పూర్వ చదివేటప్పటి పేర్లతో సహా [illegible] నామాలు తనకు పంపాలని కోరుతున్నారు- పూర్వవిద్యార్థినులుతమకు తెలిసిన యితరులకు కూడా తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు".

శ్రీనగర్‌కు దాగ్‌హమర్షెల్డు రాక

ప్రధాని బక్షితో చర్చలు

శ్రీనగర్, మార్చి 20

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి దాగ్‌హామర్షెల్డు నేటి ఉదయం ప్రత్యేక విమానంలో రెండు రోజుల పర్యటననిమిత్తం యిక్కడికి వచ్చారు.

ఆయన శ్రీనగర్ వచ్చిన వెంటనే కాశ్మీర్ ప్రధానిబక్షీ గులాంమహ్మద్‌ను కలుసుకొని 16 నిముషములపాటు మాట్లాడారు.

కాశ్మీర్ పర్వత సౌందర్యాన్ని చూసి ఆనందించాలని తానుయిక్కడికి వచ్చినట్లు చెప్పారు.

హామర్షెల్డు రేపు ఉరి భాగంలోని యుద్ధవిరమణ రేఖను సందర్శిస్తారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

దిగువ విషయములను చర్చించుటకుగాను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క నెలసరి సమావేశమును దారుష్షఫా కార్పొరేషన్ హాలులో 1959 మార్చి 27 వ తేదీ శుక్రవారము సా॥ 4-0 గం॥ జరుపబడును.

1. గత సభాచర్య ధృవీకరణ.
2. ప్రశ్నలు.
3. స్టాండింగ్ కమిటీ తీర్మానము, మున్సిపల్ స్థలము ప్రాంతు కొరకు శ్రీమతి అమీనాబేగం, ఎ. సి. గార్డు, సింతల్ బస్తీవారు పెట్టుకొన్న దరఖాస్తు.
4. స్టాండింగ్ కమిటీ తీర్మానము హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పురుష కన్సర్వెన్సీ పనివారల దుస్తుల సప్లయి. ఎస్టాబ్లిష్‌మెంటు.
5. స్టాండింగ్ కమిటీ తీర్మానము, హైదరాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ స్లేమరీ, అదనపు ఖర్చు మంజూరికోరుట.
6. స్టాండింగ్ కమిటీ తీర్మానము, వసూల పూర్తిచేయుట గురించి.
7. స్టాండింగ్ కమిటీ తీర్మానము, ఇతర కార్పొరేషనుల అధ్యయన యాత్రపై జాయింట్ కమిటీ ఆఫ్టోయ్ సభ్యుల పంపించుట.
8. స్టాండింగ్ కమిటీ తీర్మానము, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మద్రాసు, బొంబాయి, ఢిల్లీ, కలకత్తాల కార్పొరేషనులలోని పరిపాలన అధ్యయనముకొరకు మున్సిపల్ కార్పొరేషను యొక్క కొంత మంది కౌన్సిలర్లు మరియు ఆఫీసర్ల పంపుట ప్రతిపాదన అంగీకరించబడలేదు.
9. స్టాండింగ్ కమిటీ తీర్మానము, జాయింట్ కమిటీ ఆఫ్టోయ్ సభ్యులు మరియు ఆఫీసర్ల అధ్యయన యాత్ర.
10. స్టాండింగ్ కమిటీ తీర్మానము, మలక్‌పేట తక్కువ ఆదాయ వర్గాల గృహ నిర్మాణ పథకము. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద 75 క్వార్టర్ల నిర్మాణము, అదనపుగది యేర్పాటుచేయుట.
11. అడ్‌హాక్ కమిటీ తీర్మానము, (పరిపాలన విచారణ కమిటీ) ఆర్థిక కమిటీ సెక్రెటేరియట్ డిపార్టుమెంట్ సిఫారసులు మరియు డిపార్టుమెంట్ అధికారులు అమలు పరచుట, ఉద్యోగుల తీసివేయుట సూచనలు యివ్వబడినవి.
12. హెల్తు కమిటీ తీర్మానము, మున్సిపల్ కుష్ఠు కేంద్రము.
13 హైదరాబాద్ స్టేట్ లెజిస్లేటివ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీ కాశీనాథరావువైద్య మరణమునకు శ్రీ రామారావు డోకె కౌన్సిలర్ సంతాప తీర్మానము.
14 పే కమిటీ సిఫారసులతో సంబంధించిన నాన్ గెజిటెడ్ ఉద్యోగుల డిమాండ్లగురించి శ్రీ దేవ్‌రాజ్ కౌన్సిలర్ ప్రతిపాదన.
15 పారిశుద్ధ్యముచే హైదరాబాద్ నగరములో చౌక ధాన్యపు దుకాణముల ప్రారంభించుట గురించి శ్రీ జహందర్ అలీ ఖాన్ ఆఫీసర్ కౌన్సిలర్ ప్రతిపాదన గురించి సెక్రెటరీ, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదన.

(బి. ఆర్. కపూర్)

తేది. 19-3-1959 మున్సిపల్ సెక్రెటరి.

టెండర్ నోటీస్

[illegible] టెండర్ ఆహ్వాన [illegible] పేర్కొనబడు [illegible] 1 వ ఏప్రిల్ 1959 నుండి 31 మార్చి 19[illegible] మీ యొక్క దరఖాస్తులు కమిషనర్ ఆఫ్ పోలీస్ [illegible] నకు 27 వ మార్చి 1959 లోపుగా పంపించవలయును [illegible] (1 [illegible] 2) గడ్డి 3) గోధుమపొట్టు (4) [illegible] (6) ఉప్పు 7) లిక్విడ్ (8 [illegible] (9) లూసర్న్. టెండర్ ఫారములకై, పూర్తివివరములతో 11 A. M. నుండి 3 P. M [illegible] డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్, పేట్లాబురుజ్ హైదరాబాద్ కార్యాలయము నందు పొందవచ్చును.

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్

తేది. పేట్లాబురుజు, హైదరాబాద్.

విలువగల ఆభరణముల గొప్ప వేలం

వజ్రములు, రవలు, రత్నములు, పచ్చ, ముత్యములతో పొదిగిన పూర్తి సెట్లు గల గాజులు, బట్టీలు, చెవి కమ్మలు, నెక్లేసులు, ఉంగరములు మొదలగువాటిని రేపు ఉదయం 10-0 గంటలకు.

పెర్సీస్ హోటల్ వద్ద వేలం వేయబడును.

వస్తువులను నేడు ఉదయం 10-0 నుండి సా॥ 6-0 గం॥ వరకు తనిఖీ చేసుకోవచ్చును

ఎన్. ఎ. గజ్‌దీర్ అండ్ కంపెనీ,

ఆక్షనీర్స్.

నేటి రాత్రి

5 వ సంయుక్త వారము.

వినోద్ ఫిలిమ్స్ వారి 'నాగచంప'

ప్యాలెస్ - హైదరాబాద్.

ఆటలు.- 3-30, 6-30, 9-30 గం॥

మరియు లిబర్టి - నాందేడ్. శ్రీ ప్రభాత్ - నిజామాబాద్ రాజరాజేశ్వరి - వరంగల్.

(Trupix) జనరల్ ఫిలిమ్స్ ఏజన్సీ విడుదల.

8 వ అద్భుత వారము

న్యూ ఓరియంటల్ పిక్చర్స్

ఢిల్లీ - కా - రాజా

అశోక్ & మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) విజయ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిట్ టెండరు నోటీసు

పి. డబ్ల్యు. డి. కి చెందిన రిజిష్టర్డు కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థల వద్దనుండి దిగువ పేర్కొన్న పనులకై సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

నెం.	పనిపేరు	కంట్రాక్టు మొత్తం సుమారు	కంట్రాక్టు పద్ధతి	చలానారూపంలో టెండరుతోపాటు చెల్లించవలసిన అయానాధనం
1.	హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు పాలు సప్లయి చేయుటకు భవనముల నిర్మాణము మొదటి బ్లాక్ సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్.	రు. 189000	పీస్‌వర్కు కె. 2	రు. 4730
2.	" " రెండవబ్లాక్ గ్రౌండ్, ఫస్ట్‌ఫ్లోర్.	167180	"	4180

1. 23-4-59 తేది సా॥ 3-30 గం॥ ల వరకు టెండర్లు స్వీకరించబడును.
2. 23-4-59 సా॥ 4-0 గం॥ కు దిగువపంతకం చేసిన అధికారిచే టెండర్లు తెరువబడును.
3. 11-4-59 నుండి 20-4-59 వరకు ఈ రెండు రోజులు సహా- ఆఫీసు పనిచేయు రోజులలో పనిచేయు వేళలలో చలానాద్వారా ప్రతిపనికి రు. 12-24 న, పై. లు చెల్లించి పైన పేర్కొన్నపనులకు రేట్లు షెడ్యూలు. స్పెసిఫికేషన్లతోసహా టెండరుఫారములు పొందవచ్చును. ఏ పరిస్థితుల్లోనూ యీ మొత్తం ముందరాఇవ్వబడదు.
4. ఆదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి టెండరు పంపనర్హులు.
5. ఈ పనులు 1960 మార్చి చివరకు పూర్తి కావలెను.
6. ఈపనులు యం డి యస్. యస్. అనుసరించి జరుగవలెను.
7. టెండర్లతోసహా ఆయాసంస్థలు తాములోగడచేసిన పనులజాబితా పంపవలెను.

సం. కె. రామస్వామి,

సూపరింటెండింగు ఇంజనీరు, పి డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు.

Edited Printed and Published by N NarothamReddy M.A for the Golkonda Publication Ltd Golkonda press Hyderabad (A. P.)